ఆదివారం
ప్రజాశక్తి
ఫిబ్రవరి 29, 2004





హడలగొడుతున్న రహస్య కెమెరాలు

టూరిస్ట్ గైడ్

బ్రహ్మంగారి మఠం

సిద్ధేశ్వరస్వామి ఆలయం



హ్యాపీ బర్త్‌డే

(29-2-2004నుండి 6-3-2004వరకు)

జి. నిఖిత
8సం॥,29.2. 1996
సుగుణ-నారాయణ
మక్తల్

ఎస్. శశాంక్
1సం॥,1. 3. 1993
ఉమామహేశ్వరి-శ్రీనివాస్
తిరుపతి

విక్రమ్‌యాదవ్
8సం॥,1.3.1996
రాజేశ్వరి-చిన్నబాబు
ఉయ్యాలవాడ-వరంగల్

జి. శ్రీను
6సం॥,1.3.1998
నర్సమ్మ-హనుమంతు
జియాగూడ-హైదరాబాద్

ఎస్.వి. సాయి కీర్తి
2సం॥, 2.3.2002
పావని-రామకృష్ణ
మీర్‌పేట్-హైదరాబాద్

ఎమ్. శిరీష
3సం॥, ఫిబ్రవరి-2001
వరలక్ష్మీ-శ్రీనివాసరావు
ఏలూరు-ప॥గో॥

సోని-అనుదీప్
అలివేలు-విజయ్‌కుమార్
కొల్లాపూర్-మ॥నగర్

వి. ఉస్నా
శహిద-రఫీ
రాయచోటి-కడప

కె. పల్లవి
2సం॥, ఫిబ్రవరి-2002
పద్మ-భీమయ్య
కుర్వగూడ-రంగారెడ్డి

ఎమ్. హృషికేష్
2సం॥, ఫిబ్రవరి-2002
నాగతులసి-రమేష్
నార్కట్‌పల్లి-నల్లగొండ

శిరీష
పద్మ-సైదాచారి
గరిడేపల్లి-నల్లగొండ

గమనిక:- పదేళ్ళ వయస్సు వరకు గల చిన్నారులందరికీ ఈ 'హ్యాపీ బర్త్‌డే' శీర్షిక కింద ఉచితంగా శుభాకాంక్షలు తెలియచేస్తాం. దీనికి మీరు చేయవలసిందల్లా మీ చిన్నారి పుట్టిన రోజుకు 20 రోజులు ముందుగా ఓ కలర్ ఫొటో జత చేసి పుట్టినతేదీ, తల్లిదండ్రుల పేర్లు, చిరునామా వంటి వివరాలు పంపడమే. ప్రజాశక్తి శుభాకాంక్షలతో మీ చిన్నారి పుట్టిన రోజును ఆనందంగా జరుపుకోండి.

పంపవలసిన చిరునామా:

"హ్యాపీ బర్త్‌డే" 1-1-298/4. ప్రజాశక్తి కార్యాలయం, స్ట్రీట్ నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్-20.

లీడర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి,
ఆదివారం అనుబంధం



అన్ని శీర్షికలు ఆకట్టుకున్నాయి!

15 ఫిబ్రవరి ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో అన్ని శీర్షికలు బాగున్నాయి. ముఖ్యంగా కవర్ స్టోరీ 'కాల్ సెంటర్స్' గూర్చిన సమాచారం సమగ్రంగా అందించారు. కాల్ సెంటర్ అందులో పనిచేసే వారి కెరీర్ గూర్చి విపులంగా వివరించారు. ఆరోగ్యం పేజీలో ఈ వారం 'బైపాస్ సర్జరీ లేకుండానే గుండె జబ్బుల నివారణ' గూర్చి ఇంటర్‌వెన్షనిస్ కార్డియాలజీ డాక్టర్ ఫయాజ్ షాల్ గారి ఇంటర్వ్యూ విశేషాలు బాగున్నాయి. టూరిస్ట్ గైడ్ శీర్షికలో శిల్పకళ కాణాచి అనంతపురం జిల్లాలోని లేపాక్షి, గుత్తి, తాడిపత్రి పట్టణాలలో గల వివిధ దేవాలయాల గూర్చి తెలుసుకున్నాము. అక్కడి శిల్పకళా సంపద గూర్చి తెలుసుకున్నాము.

– కామిడి సతీష్ రెడ్డి,
చిట్యాలగ్రామం, వరంగల్ జిల్లా

కంటతడిపెట్టించిన రియల్ స్టోరీ

ఫిబ్రవరి 15 ఆదివారం అనుబంధంలో ప్రచురించిన రియల్ స్టోరీ 'చేతుల్లేని సరస్వతి' కంట తడి పెట్టిం చింది. మనసంతరాలను కదిలించింది. తండ్రి

ప్రభుదాస్ ప్రోత్సాహంతో సోదరి సబిత టెన్త్ క్లాసులో టాపర్‌గా నిలిచింది. అంగవైకల్యాన్ని లెక్క చేయక పట్టుదలతో విజయం సాధించడం అభినందనీయం. ఇంత మంచి వెలుగులోకి తెచ్చినందుకు 'ప్రజాశక్తి'కి అభినందనలు. సబిత జీవితం విద్యార్థులకు, యువతకు స్ఫూర్తిదాయకం. పరీక్షల సమయంలో ఇలాంటి ప్రచురణ రావడం సందర్భోచితంగా ఉంది. ప్రభుదాస్ లాంటి తండ్రి ప్రతి ఒక్కరికి ఉండాలి. తల్లి లేకపోయినా అన్నీ తానే అయి ఏనాడూ ఆమె నిరుత్సాహానికి గురికాకుండా చూసుకోవడం ఆదర్శనీయం. కానీ ఆమె చిరునామాను ప్రచురించినట్లయితే ఇంకా బాగుండేది. ఎందుకంటే మా అనుభూతులు స్వయంగా ఆమెతో పంచుకునే వాళ్ళం. ఇప్పటికైనా ఆమె చిరునామాను ప్రచురించవలసిందిగా కోరుతున్నాను.

– చంద్రశేఖర్, కోదాడ, నల్గొండ జిల్లా.

– మేడూరి సత్యనారాయణ,
తిరువూరు, కృష్ణా జిల్లా.



"ఔరా!"

15 ఫిబ్రవరి ఆదివారం ప్రజాశక్తిలో 'ఔరా' శీర్షికలో ప్రచురించినవి అన్నీ బాగున్నాయి. ముఖ్యంగా మనలో మాట చాలా బాగుంటోంది. కాల్‌సెంటర్స్ గురించి వివరంగా ఇచ్చినందుకు థాంక్స్. 'వక్రరేఖలు' కథ బాగుంది. గుండెజబ్బుల నివారణ వ్యాసం బాగుంది.

– పి.ఎస్.ఎస్.కిరణ్, హైదరాబాద్

కాల్‌సెంటర్స్

ఇంతవరకు కాల్‌సెంటర్స్ గురించి పేపర్లలో చదవడమే గాని వాటి గురించి ఏమీ తెలియదు. ఫిబ్రవరి 15వ తేదీ అనుబంధంలో కాల్‌సెంటర్స్, అవుట్‌సోర్సింగ్ గురించి విపులంగా రాసి ఎంతో విలువైన సమాచారాన్ని అందించారు. ఈ వ్యాసం ద్వారా పట్టభద్రులైన నిరుద్యోగులకు గల ఉపాధి అవకాశాల గురించి తెలుసుకోవడానికి వీలుకలిగింది. ఎంతో ఉపయోగకరమైన కవర్‌స్టోరీ ఇచ్చిన ప్రజాశక్తి సంపాదకులకు కృతజ్ఞతలు.

వి. శివకుమార్,
వి. మనోజ్‌కుమార్
ఉప్పల్, హైదరాబాద్.

మనలో మాట

శునకరాజం

శునకాలు అనేకరకాలు...

వీధికుక్కలు, బొచ్చుకుక్కలు, పోలీసు కుక్కలు ఇలా....

వీధికుక్కలు అంటే భయపడని వారుండరు.. వాటి సంగతే వేరు..

ఇక పోలీసు కుక్కలంటే నేరస్థులకు హడల్..

మరి బొచ్చుకుక్కలు... వీటికి విలువెక్కువ, పవర్ ఎక్కువ, తిండి ఎక్కువ, గౌరవం, గారాబం కూడా ఎక్కువ. ఒక్కటేమిటి? అన్నీ ఎక్కువే...

మళ్ళీ వీటిలో పలు రకాలు...

సినీతారల కుక్కలు, క్రీడాకారుల కుక్కలు, రాజకీయనాయకుల కుక్కలు....

రాజకీయ నాయకుల కుక్కల్లో అమెరికా అధ్యక్షులవారి కుక్కంటే మహాపవర్ గలది...

పాపం బుష్‌గారు ఎంతో గారాబంగా పెంచుకుంటున్న కుక్కగారు ఈమధ్యనే చనిపోయింది...

అది మామూలు కుక్కగారు కాదు గదా? ప్రపంచంలోని శునకాలన్నింటికీ రాజుగారయ్యే...!

అందుకే తనదేశంలో మామూలు ప్రజలు చనిపోయినా, పరాయిగడ్డపైన సైనికులు మరణించినా పట్టించుకోని అధ్యక్షుల వారి ధవళ భవనం కుక్కగారి మరణానికి చింతిస్తూ ఒక సంతాపప్రకటన విడుదల చేసింది.

ఇంతకాలం శ్వేతసౌధంలో తన వెంటే తిరిగిన పెంపుడుకుక్క ఇక లేదని తెలిసి బుష్ గారు తల్లడిల్లిపోయారుట!

మనుషుల ప్రాణాల కంటే కుక్కలకే ఎక్కువ విలువనిచ్చే బుష్ గారి కుక్క చనిపోవడం అమెరికాలో ఒక విషాదమే మరి!?

బుష్‌గారు తనకు ఏదైనా బాధ కలిగితే దాన్ని ప్రపంచమంతా అనుభవించాలంటారు... అందుకే కాబోలు ఆయన కుక్క మరణం గురించి ప్రపంచంలోని పత్రికలన్ని బాక్స్ కట్టిమరీ ప్రచురించాయి.

అమెరికా, ఐరోపా దేశాల్లో పేదల ఇంట్లో మనుషులుగా పుట్టే కంటే గొప్పవారి ఇంట్లో కుక్కలుగా పుట్టడమే మేలని భావించే పరిస్థితులు వస్తున్నాయట!?

ఐరోపా దేశాల్లో శునకాల ఆరోగ్యం కోసం వాటి యజమానులు జిమ్‌లు ఏర్పాటు చేసి సంరక్షిస్తున్నారని వినికిడి....

అలాగే బుష్‌గారి దేశంలో శునకాలకు యోగాసనాలు వేయించి మరీ ఆరోగ్యాన్ని కాపాడుతున్నారట!

ఇదండీ రాజుగారి శునకాలు, శునకరాజుల సంగతి!

మరి మన సంగతేమిటి?

ఈ సంచికలో . . .

కార్టూన్ కదంబం...	. . . 4
ఔరా!	. . . 5
కవర్ స్టోరీ	. . . 6
బాలల కథ	. . . 11
బాలనేస్తాలు	. . . 12
రియల్‌స్టోరీ	. . . 14
జీవనశైలి	. . . 15
ఇంతిసంగతులు	. . . 16
ఆరోగ్యం	. . . 18
పుస్తక పరిచయం	. . . 20
న్యాయసలహాలు	. . . 24

ఇంకా...

విశ్వ సుందరి

కథ ... 9, 10

చూస్తే బికారి.. నోటినుండి కవితా ఝురి..!

రియల్ స్టోరీ.... 17



ప్రాచీన ఆలయాలు పచ్చని అడవుల కడప

టూరిస్ట్‌గైడ్ . . . 21

భారతీయ సాంస్కృతిక శిరోమణి రుక్మిణి

కళాసాహితి . . . 22, 23



K.V.R. B.Com.,B.L., (Director)

SPEAK ENGLISH FLUENTLY

తెలుగు తెలిస్తే చాలు...

మీరు ఇంట్లోనే ఉండి సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి!

5 లక్షలమందికి పైగా నేర్చుకున్న ఇంగ్లీష్ కోర్సు మరి మీరూ...

స్టూడెంట్ అభిప్రాయం

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ ఫ్లూయెంట్‌గా మాట్లాడలేకపోయేవాడిని. నాకు ఒక మిత్రుని సలహా లభించి కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్స్ తెప్పించి చదివాను. కేవలం ఒక్క నెలరోజుల్లోనే చక్కగా ఇంగ్లీష్ మాట్లాడగలుగుతున్నాను.

– జె.వి.రావు, విజయవాడ.

ఈ కోర్స్‌తో 25 గిఫ్ట్ పుస్తకాలు ఉచితం!

1. హిందీ స్పీకింగ్ కోర్సు 2. తమిళ స్పీకింగ్ కోర్సు 3. కన్నడ స్పీకింగ్ కోర్సు 4. మలయాళం స్పీకింగ్ కోర్సు 5. బెంగాలీ స్పీకింగ్ కోర్సు 6.. మరాఠీ స్పీకింగ్ కోర్సు 7. పంజాబీ స్పీకింగ్ కోర్సు 8. గుజరాతీ స్పీకింగ్ కోర్సు 9. అరబిక్ స్పీకింగ్ కోర్సు 10. ఉర్దూ స్పీకింగ్ కోర్సు 11. ఒరియా స్పీకింగ్ కోర్సు 12. సాన్‌స్క్రిట్ స్పీకింగ్ కోర్సు. (12 ఇన్ 1 పాకెట్ సైజులో) 1. ఇంగ్లీష్ డిక్షనరీ 2. వర్డ్ పవర్ 3. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ 4. వెర్బ్స్ డిక్షనరీ 5. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ. (5 ఇన్ 1 పాకెట్ సైజులో) 1. ఈజీ మనీ ఎర్నింగ్ కోర్సు. 2. సీక్రెట్ మ్యాజిక్ కోర్సు. 3. జెంట్స్ స్మార్ట్‌నెస్ కోర్సు. 4. బ్యూటీ ట్రీట్‌మెంట్ కోర్సు. 5. సక్సెస్‌ఫుల్ ఎగ్జామినేషన్ కోర్సు. 6. యోగా కోర్సు. 7. పా 'మిస్టరీ' కోర్సు. 8. కిచెన్ ట్రీట్‌మెంట్ కోర్సు. (8 ఇన్ 1 పాకెట్ సైజులో) గిఫ్ట్ పుస్తకాలు సైజు 9 cm X 11 cm లోనూ, కోర్సు మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ ఉంటాయి. *ఈ ఇంగ్లీష్ కోర్స్ తర్వాత మరో నాలుగు నెలల కోర్సు కూడా ఉంది. ఈ కోర్సులు నియమిత నామమాత్రపు ఫీజుతో పంపుతాము. మీరు కావాలనుకుంటే పొందవచ్చు. తప్పకుండా తీసుకోవాలన్న ఎలాంటి నిబంధన లేదు.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

5 లక్షలమందికి పైగా నేర్చుకున్న ఇంగ్లీష్ కోర్సు

నెల్లూరులో ఒక్కరోజు స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ నిర్వహిస్తున్న కె.వి.ఆర్.

ఇదే విధంగా విజయవాడ, తిరుపతి, కడప, ఒంగోలు, ఏలూరు తదితర ప్రాంతాలలో కూడా నిర్వహించడం జరిగింది.

2772

KVR INSTITUTE
Award Winner

ఉచితం! రూ.100/-లు విలువచేసే 'మెమరీ ఇంప్రూవ్‌మెంట్ కోర్సు' (సంపుల్ ఇంగ్లీష్‌లో)

No.76, Habibullah Road, T.Nagar, Chennai - 17. Ph: 044-56107404.

నాకు కె.వి.ఆర్. ఇంగ్లీష్‌కోర్స్, అడిషనల్ బుక్స్, పేపర్ చార్ట్స్, 25 గిఫ్ట్‌పుస్తకాలు మరియు ఉచితంగా ఇచ్చే మెమరీ ఇంప్రూవ్‌మెంట్ కోర్సు వి.పి.పి. లో పంపండి. పోస్ట్‌మేన్‌కు రూ.250/- లు పైకం చెల్లించి తీసుకుంటాను.

(మీ చిరునామా స్పష్టంగా అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో వ్రాయండి. లేనిచో కోర్సును పంపుటకు వీలుపడదు)

Name: ....

Address: ....

....

.... Pin Code: ☐☐☐☐☐☐

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ● CHENNAI: 56107404. ● NELLORE: 2342347, Cell No.9440 283825.

అన్ని జిల్లా కేంద్రాలలోనూ మా ఫ్రాంచైజీలు ఇవ్వబడును. ఉత్సాహమున్నవారు మాతో సంప్రదించగలరు.

యువతకు పథకం
ఓటు

కార్టూన్ కదంబం


ఇందులో ప్రచారం చేయడానికి వీల్లేదు, ముందు కిందకు దిగు...


ఎన్నికల్లో ఓట్లేస్తే అందరికీ ఇలా రక్షణ కల్పిస్తారుట
ఓటు

ఓటు
టిఆర్ఎస్
పొత్తు
కాంగ్రెస్
ఎన్నికలు

ఔరా!



తరగతి గదుల్లో గూఢచార కెమెరాలు

గూఢచార కెమెరాలు సృష్టిస్తున్న కలకలం అంతా ఇంతాకాదు. ఇంతవరకు రాజకీయ నాయకులకే ఉచ్చు బిగిస్తున్న ఈ కెమెరాలను పిల్లలను వేధించడానికి కూడా దేశంలోని అనేక పాఠశాలలు ఉపయోగించుకుంటున్నాయి. గుజరాత్‌లోని అహ్మదాబాద్, బరోడా నగరాల్లోని కొన్ని పాఠశాలలు పరీక్షల సమయంలోనూ ఇతర సమయాల్లోనూ కనిపించని కెమెరాలను క్లాస్‌రూమ్స్‌లో అమర్చుతున్నారు. హైదరాబాద్‌లోని పలు స్కూళ్ళలో కూడా వీటిని ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలను ప్రిన్సిపాల్ గదిలోని టెలివిజన్‌కు అనుసంధానం చేస్తారు. పిల్లలు అల్లరి చేసినా, పరీక్షల్లో కాపీలు కొట్టినా ఈ కెమెరాలతో పట్టుకుని శిక్షిస్తున్నారట! అసలే పుస్తకాల బరువుతో ఈసురోమంటున్న విద్యార్థులను ఈ పాఠశాల యాజమాన్యాలు స్వేచ్ఛగా ఉండనీయదలచు కోలేదన్నమాట.

ఇన్‌స్పెక్టర్ పిల్లి

పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో శునకాలు సేవలందించడం చూస్తున్నాం. అయితే న్యూజిలాండ్‌లో ఒక పిల్లికి ఇన్‌స్పెక్టర్ హోదా ఇచ్చి అక్కడి ప్రభుత్వం గౌరవించిందిట! ఆ దేశ వ్యవసాయశాఖ ఒక పిల్లికి సముద్ర కంటెయినర్ల విభాగంలో ఇన్‌స్పెక్టర్‌గా నియమించి గుర్తింపు పత్రాన్నిచ్చింది. అప్పటికే పర్యావరణ పరిరక్షణ విభాగంలో ఉద్యోగిగా పనిచేస్తున్న ఆ పిల్లిని సర్వీస్‌లోకి తీసుకున్నట్లు ఒక సర్టిఫికెట్‌ను కూడా ప్రభుత్వం జారీ చేసిందిట! రెండు సంవత్సరాల వయస్సు గల ఆ పిల్లి వ్యవసాయ శాఖ నిర్వహించిన ఒక ఆన్‌లైన్ పరీక్షలో కూడా ఉత్తీర్ణురాలైందట!





పాపం అమెరికా బాలలు!?

అన్ని దేశాల్లోనూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామంటూ దురాక్రమణలకు పాల్పడే అమెరికా పాలకులు అక్కడి చిన్నారి విద్యార్థులను కూడా వేధిస్తున్నారు. న్యూజెర్సీలోని స్కూళ్ళలో పిల్లలకు ఇచ్చే ఇంటర్వెల్ సమయాలను నెలకు పదిహేనుకు కుదించారట. అంటే రెండు రోజులకు ఒకసారి, గతంలో రోజూ ఇంటర్వెల్ ఉండేది. ఇటీవల ఏమైందో ఆ సమయాన్ని కుదించేసరికి విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్కూళ్ళలో సమయం లేక తమ పిల్లలు తినడానికి, తాగడానికి కుదరక నీరసించిపోతున్నారని వారు వాపోతున్నారు.

కవర్ స్టోరీ

ఇ.వి. బాలాజీ,
వి.వి. వరప్రసాద్

గత కొన్నేళ్ళుగా మనదేశంలో పరిశోధనాత్మక జర్నలిజం కొత్తపుంతలు తొక్కుతోంది. అంతులే కుంభకోణం, భాగల్పూర్ ఖైదీల చిత్రహింసలు, బోఫోర్స్ కుంభకోణాలు వెలికితీయడానికి ఆనాడు పడిన శ్రమకు, నేడు తెహల్కా తరహా సంచలన, పరిశోధనాత్మక జర్నలిజం కోసం చేస్తున్న కృషికి రూపంలో చాలా తేడా ఉంది. ఆధునిక శాస్త్ర పరిజ్ఞానం నేటి పరిశోధనాత్మక జర్నలిజానికి ప్రాణం పోస్తోంది. టీవీ జర్నలిస్టులు ఉపయోగిస్తున్న బుల్లి (రహస్య) కెమెరాలు అవినీతిపరుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తిస్తున్నాయి. నోట్లు లెక్కబెడుతూ బిజెపి అధ్యక్షుడు బంగారు లక్ష్మణ్ దొరికిపోయినా, రక్షణ సామగ్రి కొనుగోళ్ళ వ్యవహారంలో జార్జి ఫెర్నాండెజ్‌కు చెందిన సమతా పార్టీ నేతలు కన్నంలో దొంగల్లా చిక్కినా, కేంద్రమంత్రి జుదేవ్ టేపుల వ్యవహారం అయినా ఆధునిక విజ్ఞానం అందించిన బుల్లి కెమెరాల పుణ్యమే. ఇటీవల కొన్ని తెలుగు న్యూస్ ఛానల్స్ కూడా బుల్లి కెమెరాలతో అవినీతిపరులను హడలెత్తిస్తున్నాయి.



నోట్లు లెక్కిస్తూ దొరికిపోయిన బంగారు లక్ష్మణ్

హడల గొడుతున్న రహస్య కెమెరాలు

విజ్ఞానం ఎంత వేగంగా పెరుగుతోందో దాన్ని ఉపయోగించుకుని నేరాలు చేసేవారి సంఖ్య అంతవేగంగానూ పెరిగిపోతోంది. ఈ పరిస్థితుల్లోనే పత్రికలు, ప్రసారసాధనాల బాధ్యతా పెరుగుతోంది. నేరాలు, ఘోరాలు చేసేవారిపైన, అవినీతిపరుల చేష్టలపైనా పత్రికలు, టెలివిజన్ ఛానళ్ళు ఒక కన్ను వేసి ఉంచుతున్నాయి. జర్నలిజంలో సంచలనాలకు తెరలేపిన బుల్లి కెమెరాలు మనకు కొత్తే అయినా చాలా సంవత్సరాల క్రితమే పశ్చిమ దేశాల్లోని వారి జీవితంలో భాగమయ్యాయి. ఆధునిక పరిజ్ఞానం అందించిన బుల్లికెమెరాలను ఉపయోగిస్తూ మనదేశంలోని జర్నలిస్టులు అవినీతిపరుల భరతం పట్టడానికి ప్రయత్నిస్తుండగా వీటికి కేంద్రబిందువైన అమెరికాలో రహస్య కెమెరాల వాడకం వెర్రి తలలు వేస్తోంది. ఎంటివి, రియాల్టీ టివి వంటి కొన్ని ఛానల్స్ అమెరికాలో వ్యక్తుల ప్రయివేటు జీవితాల్లో తొంగి చూస్తున్నాయని, కొన్ని సంఘటనలను టెలివిజన్ ఛానల్‌లో యథాతథంగా ప్రసారం చేసి మానసిక క్షోభ కలిగిస్తున్నాయని వార్తాసంస్థల కథనం. వీటిపై కోర్టుల్లో కేసులు కూడా నడుస్తున్నాయి.



అమెరికా రియాల్టీ టీవి 'వాస్తవ' కార్యక్రమానికిదో మచ్చుతునక.

ఇవన్నీ భారతదేశంలో కూడా అందుబాటులోకి రావడంతో అమెరికా తరహా సంఘటనలు మన అనుభవంలోకి వచ్చే రోజులు ఎంతో దూరంలో లేవు.. ఈ కెమెరాల పని విధానం, కొన్ని సంఘటనల గురించి తెలుసుకుందాం...

రహస్య కెమెరాలతో కొన్ని సంఘటనలు చిత్రించడం, రోడ్డు వెంట వెళ్ళే వారిని అకారణంగా భయోత్పాతానికి గురిచేయడం, వారి మనోభావాల్ని రహస్య కెమెరాలతో చిత్రించడం ప్రస్తుతం అమెరికాలోని కొన్ని టీవీ ఛానెళ్ళకు అలవాటుగా మారిపోయింది. యువతులను అసభ్యంగా చిత్రించడం కూడా ఒక కార్యక్రమంగా పెట్టుకున్న ఛానెళ్ళు తయారయ్యాయి. అయితే ఇవేమీ వారికి తెలియవు. కొన్ని సంఘటనలు చిత్రీకరించిన తరువాత తెలిపినా, మరికొన్ని టీవీలో చూసిన తర్వాత మాత్రమే తెలుస్తోంది. దీంతో నేడు అమెరికా ప్రజలు ఎక్కడ రహస్య కెమెరాలు పనిచేస్తున్నాయో తెలియక అయోమయానికి గురవుతున్నారు.

అమెరికన్ మ్యూజిక్ ఛానెల్ ఎంటీవీ ఇటీవల ప్రసారం చేస్తున్న 'బాయిలింగ్ పాయింట్స్' కార్యక్రమాలన్నీ ఈవిధంగా రహస్య కెమెరాలతో చిత్రించినవేనట! ఇవన్నీ న్యూయార్క్ నగరంలోనే చిత్రీకరించారు. ట్యాక్సీల్లో, హోటళ్ళలో, హోటల్ గదుల్లో, పార్కుల్లో, ఇతర బహిరంగ ప్రదేశాల్లో కొందరు వ్యక్తులు రహస్య కెమెరాలతో కొన్ని సహజమైన సంఘటనలు చిత్రీకరిస్తున్నారు. అలాగే పడకగది సన్నివేశాలు కూడా చిత్రీకరించి అమ్ముకుంటున్నారు. ఈ సంఘటనలు పౌరహక్కులను, దేశంలోని చట్టాలను ఉల్లంఘించడమేనని సామాజిక శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ప్రజలు ఏమనుకుంటున్నా పట్టించుకునే స్థితిలో లేని టీవీ ఛానల్స్

చట్టాలకు అతీతంగా వ్యవహరిస్తూ సమాజానికి హాని చేసే ఘరానా నేరస్తులకు నేడు కొదవలేదు. ఇటువంటి వారిలో అధికార పదవుల్లో వుండే వారే ఎక్కువ మంది. చట్టం తమనేమీ చేయలేదన్న ధీమాతో సమాజాన్ని, ప్రజలను నిలువుదోపిడీ చేసే ఈ తరహా వ్యక్తుల ఆటకట్టించటం ఎంతైనా అవసరం. అలనాటి అమెరికా అధ్యక్షుడు నిక్సన్ వాటర్‌గేట్ కుంభకోణం నుండి తాజా నకిలీ స్టాంపుల కుంభకోణం వరకు అనేక మంది ఘరానా నేరస్తుల గుట్టు రట్టు చేసిన ఘనత ఆధునిక విజ్ఞానానిదే. శాస్త్ర పరిశోధనలు అందించిన ఇటువంటి పరికరాల్లో మినియేచర్ కెమెరాలు, టేప్ రికార్డర్లు పాత తరానికి చెందినవే అయినా ఇప్పుడు నేరస్తుల ప్రతి కదలికను చిత్రీకరించే వీడియో కెమెరాలు, రిమోట్ ఆపరేటింగ్‌తో సునిశితమైన దృశ్యాలను, శబ్దాలను నమోదు చేయగల పరికరాలు కోకొల్లలు.



కెమెరా

వైర్లెస్ మైక్రోకామ్:

ఇంగ్లాండ్‌లో రూపు దిద్దుకున్న ఈ పరికరం

మొత్తం బరువు 20 గ్రాములు. అరంగుళం కన్నా తక్కువ మందంలో అంగుళం పొడవు, ముప్పావు అంగుళం వెడల్పు వుండే ఈ కెమెరాను వీడియో రిసీవర్‌తో అనుసంధానించి అత్యంత విలువైన సమాచారాన్ని అతి రహస్యంగా నమోదు చేసే వీలుంది.

వైర్లెస్ వాయిస్ రికార్డర్:



ఈ పరికరం ద్వారా మనకు సమీపంలో 35 అడుగుల పరిధిలో చోటు చేసుకునే ప్రతి చిన్న శబ్దాన్ని నమోదు చేసే వీలుంది. మన ఆఫీసులో టెలిఫోన్‌తో ఈ పరికరాన్ని అనుసంధానిస్తే ఆఫీసు నుండి బయటకు వెళ్లే, లోనికి వచ్చే (ఔట్‌గోయింగ్, ఇన్‌కమింగ్) ప్రతి సమాచారాన్ని నమోదు చేస్తుందీ పరికరం. ఇది కూడా అమెరికాలో రూపుదిద్దుకున్న పరికరమే.



మైక్రో కెమెరా (ఫర్ మొబైల్ ఫోన్స్):

జపాన్‌కు చెందిన ఫుజిట్సు కంపెనీ రూపొందించిన ఈ కెమెరా ప్రపంచంలోకెల్లా అతి చిన్న, అతి తేలికైన కెమెరా. దీని బరువు 0.3 గ్రా. మొబైల్ ఫోన్‌లతో అనుసంధానించే ఈ కెమెరాలతో అతి స్పష్టమైన వీడియో సమాచారాన్ని పంపే వీలుంది. అతి తక్కువ శక్తి వినియోగంతో సమాచారాన్ని అందించే ఆధునిక సాధనం ఇది.

మొబైల్ ఫోన్ విత్ కెమెరా:

ఇది ఇప్పుడు మార్కెట్‌లో ఉన్న అత్యాధునిక పరికరం. మనం వేరేవారితో మాట్లాడుతున్న సమయంలో మన ఎదుట జరిగే సంఘటనలను చిత్రీకరించే అత్యద్భుత సాధనం. జపాన్‌కు చెందిన శాంసంగ్ కంపెనీ తయారు చేసిన ఈ సాధనం ప్రస్తుతం భారతీయ మార్కెట్‌లో కూడా అందుబాటులో వుంది.

పోర్టబుల్ లై డిటెక్టర్:

అమెరికాలో రూపు దిద్దుకున్న ఈ సాధనం మనిషిలో అంతర్గతంగా దాచిపెట్టుకున్న భావాలను వెలికి తీస్తుంది. మనలో ఎగసిపడే ఉద్వేగాలను వెలికి తీయటంతో పాటు ఎదుటి మనిషి చెప్పే మాటల్లో నిజానిజాలను, అతడి ప్రవృత్తిని, మానసిక స్థితిని, అతడి భావోద్వేగాలను ఈ పరికరం మనకు సుస్పష్టంగా అందిస్తుంది.

మాత్రం తమ పనిని తాము చేసుకుపోతున్నాయి. పైగా సెల్‌ఫోన్ కెమెరాలు కూడా రావడంతో షోకిల్లా రాయిళ్ళు రోడ్డుపై వెళుతూ ఫోన్‌లో మాట్లాడుతున్నట్లు నటిస్తున్నారు. కాని వారు చేసేది రోడ్డుపై వెళ్ళే అందమైన అమ్మాయిలను, అక్కడి విచ్చలవిడి దృశ్యాలను చిత్రీకరించడమే. ఆకతాయిలు ఆ ఫోటోలను అడ్డుపెట్టుకుని తర్వాత బ్లాక్‌మెయిలింగ్‌కు కూడా పాల్పడుతున్నారు. ఇదంతా నేటి అమెరికాలో ఒక ఇబ్బందికర పరిస్థితిని సృష్టిస్తోంది.

మ్యూజిక్ ఛానల్స్ స్వచ్ఛందంగా వచ్చే వారితో పాటలు, దృశ్యాలు చిత్రీకరించే రోజులు పోయాయి. అంతా సహజంగా ఉండే దృశ్యాలు కోరుకుంటున్నారని అందుకే రహస్య కెమెరాలతో రూపొందించిన అత్యంత వాస్తవిక దృశ్యాలను టీవీల్లో చూపిస్తున్నామని రియాల్టీ టీవీ కో-ప్రొడ్యూసర్ బ్యారీ పానిక్ అంటున్నారు. ఆక్సిజన్ నెట్‌వర్క్ అనే సంస్థ రియాల్టీ టీవీలో 'గర్ల్స్ బిహేవింగ్ బ్యాడ్లీ' అనే కార్యక్రమాన్ని రహస్యకెమెరాతో చిత్రీకరించి నిర్వహిస్తోంది. అందులో కో-ప్రొడ్యూసర్‌గా పనిచేస్తున్న బ్యారీ మ్యూజిక్ ఛానెల్స్‌లో కొత్త శకం ఆరంభమైందని, ఇప్పుడు అంతా సహజసిద్ధమైన కార్యక్రమాలనే కోరుకుంటున్నారని, ఇందుకోసం స్వయంగా ముందుకువస్తున్నారని చెబుతున్నారు. ఎక్కువగా యువతులపైనే ఈ రహస్య కార్యక్రమాలను రూపొందిస్తున్నారు.

రియాల్టీ టీవీ అసభ్య దృశ్యాలనే కాకుండా ప్రజలను భయోత్పాతానికి గురిచేసే సంఘటనలు కూడా సృష్టించి, వాటిని చిత్రీకరిస్తోంది. "ఒక హోటల్ గదిలో రహస్య కెమెరాలు బిగించి ఉంటాయి. ఆ గదిని అద్దెకు తీసుకున్న జంట బయటకు వెళ్ళి వస్తారు. వారు వచ్చేసరికి ఆ గదిలో ఒక శవం పడి ఉంటుంది. దీంతో ఆ జంట భయపడిపోతారు. ఏం చేయాలో తోచక పిచ్చి పిచ్చిగా ప్రవర్తిసారు. హోటల్ నిర్వాహకులకు, ఆ తర్వాత పోలీసులకు చెబుతారు. పోలీసుల ప్రశ్నలతో వారికి పిచ్చెక్కుతుంది" ఈ దృశ్యాలన్నీ రహస్య కెమెరాలు చిత్రీకరిస్తాయి. కొద్ది రోజుల్లో ఆ సంఘటనలన్నీ టీవీలో ప్రసారమవుతాయి. ఇందుకోసం ఏదో ఒక శవాన్ని తెచ్చి ఆ హోటల్‌లో పడేసి టీవీ ఛానెల్ వారు నాటకం ఆడుతారు. చివరకు అదంతా నాటకమని తెలినా అప్పటి వరకు జరిగినవన్నీ రికార్డయిపోతాయి. రోడ్డు మీద వెళ్ళేవారిని

దుండగులు తుపాకులతో, కత్తులతో వెంటాడటం, బెదిరించడం వంటి సంఘటనలు కూడా జరుగుతున్నాయి. ఇక్కడ దుండగుల దాడికి భయపడిన వ్యక్తుల మనోభావాలు రహస్య కెమెరాల్లో రికార్డవుతాయి. ఈ కార్యక్రమాల కోసం ఉత్తుత్తి కిడ్నాప్‌లు కూడా జరుగుతున్నాయి. ఇటువంటి ఘటనలు, టీవీ ఛానెల్స్ కార్యక్రమాలపై ప్రజల్లో నిరసన పెరుగుతోంది. ఉత్తుత్తిగా జరిగిన దాడి వల్ల కలిగిన భయోత్పాతంతో ఆగ్రహించిన ఒక మహిళ కోర్టులో కేసు వేసింది. అయితే ఈ కేసును కోర్టు వెలుపల పరిష్కారం చేసుకున్నారు. రహస్య చిత్రీకరణ కోసం ఒక శవాన్ని తాము ఉండే లాస్‌వేగాస్ హోటల్ గదిలో వదవేసి భయపెట్టినందుకు ఒక జంట ఎంటీవీపై కోటి డాలర్ల నష్టపరిహారం కోరుతూ కోర్టులో కేసు వేసింది. 'హెరాస్‌మెంట్' అనే ఒక కార్యక్రమం కోసం ఆ సంఘటన సృష్టించారు. ఇలాంటివి ఎన్నో సంఘటనలు అమెరికాలో నిత్యకృత్యాలవుతున్నాయి. అయితే ఈ తరహా సంఘటనలు సృష్టించి తర్వాత వారికి అసలు విషయం చెప్పి ఆ దృశ్యాలన్నీ తమ టీవీ కార్యక్రమాల్లో ప్రసారం నిమిత్తం వారి నుండి చాలా తేలిగ్గా అనుమతి పొందుతున్నారు. వారికి కొంత మొత్తాన్ని బహుమతిగా ఇస్తామని చెప్పడంతో అప్పటివరకు అనుభవించిన మానసిక వేదన, భయం మరచిపోయి అంగీకరిస్తున్నారు. అయితే ఆ బహుమతి మాత్రం అందడంలేదని ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ స్థాయిలో కాకపోయినా మన తెలుగు టీవీ ఛానెల్స్ కూడా కొన్ని 'సహజ సిద్ధమైన' కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేస్తున్నాయి. మనవారికి అమెరికా టీవీలే ప్రేరణ కలిగిస్తున్నాయేమో!?

ఒకప్పుడు అమెరికా టెలివిజన్ ఛానెల్స్‌లో కుంభకోణాలు, క్విజ్ షోలు చూపించేవారు. ఇప్పుడు వాస్తవిక దృశ్యాలు, సంఘటనల పేరుతో ప్రజలను వేధించే పనులు చేస్తూ టీవీ రంగం నైతికత కోసం పోరాటం సాగిస్తోందని సామాజిక విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

సంచలనం సృష్టించిన కొన్ని స్కామ్‌లు

వాటర్‌గేట్ కుంభకోణం (1972): సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న కాలంలో అగ్రదేశంగా చలామణీ అవుతున్న అమెరికా అధ్యక్షుడిని పదవీ భ్రష్టుడిని చేసిన ఉదంతమిది. రిచర్డ్ నిక్సన్ అమెరికా అధ్యక్షుడుగా ఉన్న కాలంలో ప్రత్యర్థుల చేతిలో బ్రహ్మాస్త్రంగా మారిన కుంభకోణమిది. నిక్సన్ జరిపిన రహస్య సంభాషణల టేపులను బహిర్గతం చేసి ఆయన పదవీచ్యుతికి ప్రత్యర్థులు కృషి చేశారు. ఈ వ్యవహారంలో కీలకపాత్ర పోషించింది సమాచారాన్ని రహస్యంగా నమోదు చేసిన టేపులు.

భారత్‌ను కుదిపేసిన స్కామ్‌లకు లెక్కే లేదు. బోఫోర్స్, సెక్యూరిటీలు, హవాలా, టెలికాం, బిగ్‌బుల్ షేర్ల కుంభకోణం, లాలూ గడ్డి కుంభకోణం, జయలలిత, యూరియా, ఇస్రో, తెహల్కా, జుదేవ్, నకిలీ స్టాంపుల కుంభకోణాలవంటివి ఎన్నో వున్నాయి. ఒక అంచనా ప్రకారం ఈ స్కామ్‌లలో చిక్కుకున్న డబ్బు మొత్తం వెచ్చిస్తే మన దేశంలో మౌలిక వసతులు అమెరికాను మించి వుండేవి.

బిజెపి చేతుల్లోకి అధికార పగ్గాలు వచ్చిన తరువాత అంతర్జాతీయస్థాయిలో సంచలనం సృష్టించిన కుంభకోణాల్లో ప్రధానమైనవి తెహల్కా జుదేవ్ లంచాలు, నకిలీ స్టాంపుల చెలామణి. రక్షణ రంగానికి సంబంధించిన కొనుగోళ్లలో భారీ మొత్తాలు చేతులు మారిన వైనాన్ని ఇంటర్నెట్ పోర్టల్ తెహల్కా ప్రజల కళ్లకు కట్టినట్లు చూపింది. ఈ కుంభకోణంలో అప్పటి బిజెపి అధ్యక్షుడు బంగారు లక్ష్మణ్, కేంద్ర రక్షణ మంత్రి జార్జి ఫెర్నాండెజ్, సమతా పార్టీ నేత జయా జైట్లీ, పలువురు అధికారులు చిక్కుకున్నారు. ఆయుధాల వ్యాపారుల వేషాల్లో తెహల్కా సిబ్బంది కొందరు సైనిక దళాల అధికారులకు, బిజెపి అధ్యక్షుడు బంగారు లక్ష్మణ్‌కు భారీ మొత్తాల్లో లంచాలు ఇచ్చిన వైనాన్ని రహస్య కెమెరాలు బట్టబయలు చేశాయి. ఈ కుంభకోణం వెలుగు చూడటంతో లక్ష్మణ్ తన పదవికి రాజీనామా చేశారు. ఇందుకు నైతికబాధ్యత వహిస్తూ రక్షణ మంత్రిగా వున్న జార్జి ఫెర్నాండెజ్ అప్పట్లో పదవికి రాజీనామా ఇచ్చినప్పటికీ తరువాత కొద్దికాలానికే తిరిగి పదవి స్వీకరించటం వివాదానికి దారి తీసింది. లంచాలు మెక్కిన జార్జి ఫెర్నాండెజ్ నిర్దోషిత్వం రుజువుకాకుండానే మరలా రక్షణ మంత్రిత్వ శాఖ బాధ్యతలు అప్పగించారంటూ ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఫెర్నాండెజ్‌ను తాము మంత్రిగా గుర్తించబోమంటూ ఇటీవల లోక్‌సభ రద్దయ్యేంత వరకు బహిష్కరణను కొనసాగించాయి. సమతా పార్టీ అధ్యక్షురాలుగా వున్న జయా జైట్లీ కూడా ఈ కుంభకోణం కారణంగా పార్టీ పదవిని వదులుకోవాల్సి వచ్చింది. రక్షణ కొనుగోళ్లలో కొనసాగుతున్న అవినీతి భాగోతాన్ని బట్టబయలు చేసేందుకు ఆధునిక సాంకేతిక విజ్ఞానం సహాయంతో పాత్రికేయులు చేసిన ప్రయత్నమిది. ఇందుకు ప్రతీకారంగా తెహల్కా డాట్‌కామ్ అధిపతి తరుణ్ తేజ్‌పాల్‌ను కేంద్రప్రభుత్వం పలు విధాలా వేధించింది. ఆయన తన పోర్టల్ మూసివేసేవరకు ఊరుకోలేదు. ఇంటర్నెట్ పోర్టల్ స్థానంలో ఇటీవలే అదేపేరుతో ఆంగ్ల వారపత్రిక ప్రారంభించారు.

తెహల్కా సంచలనం తరుణ్ తేజ్‌పాల్

కేంద్రంలో మంత్రి పదవిని నిర్వహిస్తున్న ఛత్తీస్‌ఘర్ బిజెపి నేత దిలీప్ సింగ్ జుదేవ్ కూడా ఇదే విధంగా లంచాలు తీసుకుంటూ రహస్య కెమెరా కంటికి దొరకటం విశేషం. ఛత్తీస్‌ఘర్‌లో కొన్ని అటవీ భూములను ఆస్ట్రేలియాకు చెందిన ఒక కంపెనీకి లీజుకు ఇచ్చే అంశంపై దాని ప్రతినిధులు జుదేవ్‌కు భారీ మొత్తాల్లో లంచాలు ఇచ్చిన గుట్టును కెమెరాలు రట్టు చేశాయి. ఈ వ్యవహారంలో ప్రతిపక్షాల ఆందోళనకు తలొగ్గిన జుదేవ్ తన పదవిని వదులుకున్నారు.

ఇక ఈ సంవత్సరంలో వెలుగు చూసిన అతిపెద్ద కుంభకోణం నకిలీ స్టాంపుల చెలామణి వ్యవహారం. ఇది కేవలం ఏ ఒక్క రాష్ట్రానికో పరిమితం కాలేదు. దేశంలోని పదిహేడు రాష్ట్రాలకు వ్యాపించటం విశేషం. ఈ కుంభకోణంలో మంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు, రాజకీయ నేతలు, పోలీసు ఉన్నతాధికారులు వంటి అనేకమంది నిందితులుగా వెలుగులోకి వచ్చారు. ఈ కుంభకోణం ప్రధాన సూత్రధారి అబ్దుల్ కరీం తెల్గీపై ప్రత్యేక దర్యాప్తు బృందం నిర్వహించిన శాస్త్రీయ పరీక్షలు అనేక నిజాలను వెలుగులోకి తెచ్చాయి. ఈ వ్యవహారంలో మన రాష్ట్రానికి చెందిన మాజీ మంత్రి కృష్ణయాదవ్ గత మే నెలలో అరెస్టు కాగా, మరికొంతమంది పోలీసు అధికారులు కూడా తరువాత అరెస్టయ్యారు. తెల్గీపై నిర్వహించిన శాస్త్రీయ పరీక్షల్లో పదవుల్లో ఉన్న అనేకమంది గొప్పవారి పేర్లు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘనత అంతా శాస్త్రీయ విజ్ఞానానిదే అనటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. తెల్గీపై నిర్వహించిన లై డిటెక్టర్ టెస్టులు, పి-300 బ్రెయిన్ మ్యాపింగ్ టెస్ట్‌ల వంటి పరీక్షలు ఈ రహస్యాలను బట్టబయలు చేశాయి.

ఈ భారీ నేరాల్లోనే కాక మరిన్ని నేరాల్లో కూడా ఈ పరికరాలు తమ కీలక పాత్రను పోషించాయి. ఇటీవల రాష్ట్రపతి డా. అబ్దుల్‌కలాం, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి విఎన్ ఖరేలకు గుజరాత్‌లోని ఒక మేజిస్ట్రేట్ అరెస్టు వారెంట్లు జారీ చేసిన వైనాన్ని పాత్రికేయుల వీడియో కెమెరాలు సవివరంగా ప్రజల కళ్లముందుంచాయి. జాతీయ స్థాయిలోనే కాక రాష్ట్ర స్థాయిలో సైతం ఈ వీడియో కెమెరాలు పలు అవినీతి భాగోతాలను వెలికి తీశాయి. ✦

మైక్రోబగ్



చాలా చిన్నదిగా ఉండే ఈ పరికరాన్ని గదిలో బల్లకింద, గోడమీద ఎక్కడైనా అమర్చవచ్చు. 30 అడుగుల దూరం నుండైనా ఈ బగ్ మాటలను గ్రహించి ప్రసారం చేస్తుంది. గదిలో ఎవరైనా రహస్యంగా బగ్ అమర్చినట్లయితే ఆ విషయం తెలుసుకునే సాధనం కూడా అందుబాటులోకి వచ్చింది. అదే బగ్ డిటెక్టర్

విశ్వ సుందరి

సుబ్బు విశ్వసుందరిగా ఎన్నికయ్యింది.

విశ్వసుందరి కిరీటాన్ని భారతదేశానికి సాధించిన సుబ్బుమీద ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

దీంతో సుబ్బు హైటెక్ ఆంధ్రదేశానికే కాదు టోటల్ ఇండియాకే గర్వకారణమయ్యింది.

ఎందుకంటే సుబ్బు విదేశాల్లో చదువుకుని అక్కడి బ్యూటీపార్లర్లలో అందానికి మెరుగులు దిద్దుకుని ఈ పోటీల్లో పాల్గొనలేదు.

దొండ్లవాగు శ్రీనివాస్

ఆంధ్రదేశంలోని ఒక మారుమూల పల్లెటూరునుంచి వెళ్ళి మిస్ ఇండియాగా ఎన్నికైన అనంతరం మిస్ యూనివర్స్‌గా ఎన్నికయ్యింది.

సుబ్బు అసలు పేరు చింతపండు సుబ్బులక్ష్మి.

చింతపండు ఇంటిపేరు మాత్రం కాదు సుమండీ!

అయితే చింతపండు ఎందుకుందండీ అక్కడ అంటే దానికో కతుంది మరి!

సుబ్బులక్ష్మి చిన్నప్పుడు వాళ్ల పెరట్లో రెండు చింతచెట్లుండేవట. చింతకాయల సీజన్లో వాళ్లమ్మ సుబ్బులక్ష్మిని చెట్లదగ్గర కాపలా పెట్టేదట. దాంతో సుబ్బులక్ష్మి సక్కాలు ఎగ్గొట్టాల్సొచ్చేదట. తోటి పిల్లలందరూ స్కూలుకి బిస్కెట్లు, చాక్లెట్లు తెచ్చుకుంటే సుబ్బులక్ష్మిమాత్రం చింతపండు, ఉప్పు, జీలకర్ర కలిపి దంచి చీపురు పుల్లకు ఒక చివర అతికించుకుని చీక్కుంటూ వచ్చేదట. దీంతో అందరూ చింతపండుకూ పేరుకూ లింకుపెట్టి చింతపండు సుబ్బులక్ష్మి అని పిల్చేవారట. అంత తప్పితే సుబ్బులక్ష్మి ఇంటిపేరు మాత్రం ఇప్పటికీ ఎవరికీ తెలీదు!

ఇంటర్మీడియెట్ చదువుతుండగా తన పక్కనే కూర్చున్న శారదకు లైనేస్తున్న అబ్బాయిలను

చూసి తననే చూస్తున్నారని తాను అంత అందంగా ఉన్నానా అని సుబ్బు పొంగిపోయేది. వారంలో ఒక రోజు కచ్చితంగా ఎరుపు, నీలం, ఆకుపచ్చ రంగుల కాంబినేషన్లో డ్రస్ చేసుకునేది. అప్పుడు స్నేహితురాళ్లు "సుబ్బు మిస్‌ఇంటర్" అని ఎగతాళి చేసేవారు.

నవ్విన నాపచేనే పండుతుంది అన్నట్లుగా సుబ్బలక్ష్మి ఏకంగా మిస్ ఇండియాగానే ఎన్నికయ్యింది.

సుబ్బలక్ష్మి మిస్ ఇండియాగా ఎన్నిక కావడం పెద్ద గమ్మత్తుగానే జరిగింది.

ఎలాగంటే... సుబ్బలక్ష్మిని ఆట పట్టించాలని రోజూ క్లాసులో ఎగతాళిచేసే స్నేహితురాళ్లు ఆమె ఫొటోలు మిస్ ఇండియా పోటీలకు పంపారు. ఆ సంవత్సరం పోటీదారులు తక్కువమంది ఉండడంతో ఫొటోలు పంపిన అందర్నీ ప్రిలిమినరీస్‌కి పిలిచారు. స్వతహాగా సుబ్బు అందంలో అంత తీసేసేదిగా లేకపోవడం ప్రిలిమినరీస్‌లో సెలక్టయి ఫైనల్స్‌కు చేరుతుంది. ఫైనల్స్ నాడు సుబ్బలక్ష్మికి తీవ్రంగా జలుబు చేసింది. పైగా ఆమెకు ఇంగ్లీషు అస్సలు రాదు. జడ్జీలు అడిగిన ప్రశ్నలు అర్థంగాక సుబ్బు మాట్లాడిన ఒక్క ముక్కా "జలుబు జేసిల్డి" టైపులో సమాధానం చెప్తుంది. ఇదేదో ఫారిన్ ఇంగ్లీష్ అనుకున్న సెలెక్టర్లు మిస్ ఇండియాగా సుబ్బలక్ష్మిని ఎంపిక చేశారు. అప్పట్నుంచి సుబ్బలక్ష్మి కాస్తా మిస్ సుబ్బు అయిపోయింది.

* * *

భారత దేశపు మహిళలు అందాల పోటీల్లో విజయం సాధిస్తూ ఉండటంతో మిస్ సుబ్బు కూడా విశ్వసుందరి పోటీల్లో పాల్గొంటుంది.

విశ్వసుందరి పోటీలో పాల్గొనే అందాల భామలందర్నీ రోజుకో ఊరు తిప్పుతూ పిల్లినడక, కాకి నడకల పేరుతో రకరకాల పరీక్షలు పెడతారు. చలి ప్రదేశాలకు తీసికెళ్లి బికినీ డ్రస్‌లో సముద్రంలో గెంతిస్తారు. ఈ కోవలో ప్రిలిమనరీ పరీక్షల్లోనే పాపం సుకుమారమైన సుందరీమణులు టైఫాయిడ్‌తో కొంతమంది, విరేచనాలతో కొంతమంది ఆస్పత్రుల్లో చేరి పోటీల్నించి తప్పుకున్నారు.

మిస్ యూనివర్స్ కిరీటం కోసం మిస్ ఇండియా సుబ్బుతోపాటు మిస్ ఉగాండా, మిస్ ఆఫ్రికా కూడా ఫైనల్స్‌కు చేరారు. ముగ్గుర్నీ అడిగిన ప్రశ్నల్లో మిగతా ఇద్దరూ తప్పుడు సమాధానాలు చెప్పి మైనస్ మార్కులతో వెనక్కిపోగా సుబ్బు మాత్రం అర్థంగాని సమాధానం చెప్పడంతో ముందువారికంటే మెరుగని భావించిన నిర్వాహకులు ఆమెను విశ్వసుందరిగా ప్రకటించారు. ఇదండీ ఈ సెలెక్షన్ వెనుక గమ్మత్తు.

* * *

మిస్ సుబ్బు ఈ మిస్ ఇండియా గుర్తింపు ఒకవైపు ఒకింత గుర్తింపు తెచ్చినా ఆ స్థాయికి తగ్గట్టు ప్రవర్తించడం అస్సలు కుదరడంలేదు. గతంలో బుద్ధిగా లంగా, ఓణీ వేసుకుని అందరిలోనూ కలిసి పోయేది. కానీ ఇప్పుడట్లా కుదరడం లేదు. తనకు ఒక పిఏ తోడైంది. లంగా ఓణీ వేసుకోవడం, చీరకట్టుకోవడం అసలు కుదరడం లేదు. సుబ్బుకు లోలోన ఈ వ్యవహారాలపై అయిష్టత ఉన్నా పైపైకి మాత్రం అలా అలా ఉంటోంది.

మిస్ యూనివర్స్‌గా ఎన్నికైన వారు ఏదో ఒక సమాజ సేవ తప్పకుండా చెయ్యాలి కదా మరి! ఉన్నట్టుండి సుబ్బుకు సమాజసేవ చేయాల్సిన అవసరం ఏర్పడింది. తెగ

ఆలోచించింది. ఎంతకీ ఆలోచనలు తెగలేదు. అసలు సమాజసేవ అంటే ఏంటబ్బా! తాను చదువుకుంటున్నది సమాజ శాస్త్రమే మరి! అందులో ఎక్కడా సమాజ సేవ చెయ్యాలని లేదు! అనుకుంటూ తన పిఏని పిలిచింది.

"ఏంటివే. సమాజసేవ ఎలా చెయ్యాలివే" అనడిగింది తన పి.ఏ ని.

"ఏదో ఒకటి చెయ్యాలి మేడం. ఆ.. ఐడియా! పెద్ద పెద్ద హాస్పిటల్స్‌లో రోగులకి, మంచి మంచి బేబీ కేర్ సెంటర్లలో పిల్లలకి సేవ చెయ్యండి మేడం."

"ఎలా?"

"ఎలా ఏంటి మేడం. పెద్దపెద్ద ప్రైవేటు హాస్పిటల్స్‌కి వెళ్లండి. అక్కడ నర్స్ తీసిచ్చిన మాత్రలను రోగి చేతుల్లో పెట్టి మరో చేత్తో నీళ్లు అందివ్వండి. లేదంటే నిద్రలో ఉన్న రోగి దుప్పటి చెదిరిపోతే మీరు సరిచెయ్యండి."

"మరి బేబి కేర్ సెంటర్లో...?!"

అదింకా ఈజీ మేడం. బేబీకేర్‌సెంటర్లో అందంగా ఉన్న ఒక పాపాయిని ఒళ్లో కూచోబెట్టుకుని (ముడ్డికి హగ్గీస్ ప్యాడ్ ఉందో లేదో గమనించి), చిచ్చీ.. బుజ్జీ.. అంటూ ముద్దులాడండి. ఫైవ్‌స్టార్ చాక్లెట్ ఒక పిల్లాడికి ఇవ్వండి."

"యువార్ బ్రిలియంట్" మెచ్చుకుంది సుబ్బు పి.ఏని.

"ఐతే మరో ట్రిక్కు మేడం. ఈ సమాజ సేవంతా పత్రికా విలేకరులు ఫొటోలు, వీడియో తీస్తున్నప్పుడే చేయాలి మరి!"

దేశ విదేశాల్లో సన్మానాలు, టి.వి ఇంటర్వ్యూలు, సమాజసేవలతో గమ్మత్తుగా గడిచి పోతుండగా ఒకరోజు తన సొంత ఊరికి వచ్చింది సుబ్బు. విశ్వసుందరి తమ ఊరి రాకతో సన్మానం చేయాలనుకున్నారు ఆ ఊరి ప్రజలు.

"మన అచ్చమ్మ కూతురు అదేదో సుందరైందంట సూసొద్దాం రాండి" అంటూ ముసలాళ్లు, చింతపండు సుబ్బలక్ష్మిని చూడాలని చిన్ననాటి స్నేహితులూ సుబ్బు దగ్గరకు చేరారు. కానీ దగ్గర కాలేక పోయారు. కారణం సుబ్బు వారందరి కళ్లకు పాత సుబ్బులా కనిపించలేదు. విచిత్రమైన వేషధారణ, నటిస్తున్నట్లు కనిపిస్తున్న ప్రవర్తన. ఈ విషయాన్ని తెలుసుకున్న సుబ్బు కాస్త ఇబ్బందికి గురౌతూనే అందర్తో కబుర్లు చెబుతూ ఉండగా స్థానిక విలేకరులు వచ్చారు ఇంటర్వ్యూ కావాలంటూ."

"యా సూర్" అంటూ పక్కనున్న స్నేహితురాల్ని అడిగింది "మనూర్లో బేబీకేర్ సెంటర్ లేదా?" అని.

"లేదు. ఎందుకూ..."

"విలేకర్లొచ్చారు కదా! సమాజసేవ చెయ్యాలి!!" అంటూ హడావుడి పడిపోయింది విశ్వసుందరి సుబ్బు. ఆ విడ్డూరం చూసి తన వారంతా (బంధువులు, సన్నిహితులు) రెండు నిముషాల్లో అక్కడ ఒక్కరుకూడా లేకుండా వెళ్ళిపోయారు. దీంతో సుబ్బు మనసు కంగు తిని తన సమాజ సేవను రూటు మార్చేసింది.

బుద్ధుంటే మరోసారి ఇలాంటి విశ్వ సుందరి సెలెక్షన్లకెళ్ళకూడదని నిర్ణయించుకుంది. తనకెదురవుతున్న ఇబ్బందులను వివరిస్తూ విశ్వ సుందరి హోదాలోనే విశ్వసుందరి పోటీలకెవరూ ఇండియా మహిళలు వెళ్ళకూడదని ప్రచారం చేపట్టింది. ఇదే పెద్ద సమాజ సేవని భావించింది. ✦

నిజమైన స్నేహితుడు

పుప్పాల కృష్ణమూర్తి



ఒకసారి కుందేలుకు జబ్బు చేసింది. ఆ విషయం అడవి అంతా తెలిసిపోయింది. స్నేహితులంతా పరామర్శకు బయలుదేరారు. కోతి కుందేలు దగ్గరకు చేరి "ఇది జ్వరమే. పెద్దగా భయపడాల్సిన పనిలేదు. అదే తగ్గుతుందిలే" అని టేబుల్ మీదున్న అరటి పండ్లు, యాపిల్ పండ్లు శుభ్రంగా తినేసి చక్కా ఇంటికి పోయింది.

తర్వాత ఏనుగు, ఒంటె కలిసి వచ్చాయి. 'మాబోటి జంతువులకే అప్పుడప్పుడూ నలతగా వుంటుంది. నీవంటే ఎంత? తగ్గిపోద్దిలే. దిగులుపడకు" అని కుందేలు దాచుకున్న చిలగడదుంపలు, క్యారెట్లు, వెదురు బియ్యం, పచ్చగడ్డి శుభ్రంగా తినేసి మెల్లగా ఇంటిదారి పట్టాయి.

తర్వాత 'మ్యావ్' అంటూ పిల్లి వచ్చింది. "వాతావరణం మారింది గదా. అందుకే నీకీ నలత. ఒకసారి నేనైతే నెల రోజులు మంచం మీద నుండి దిగలేదు. ఆనాటి నా జబ్బుతో పోలిస్తే ఇది చాలా సింపులే. రెస్ట్ తీసుకో చాలు. అదే తగ్గిపోతుంది" అని వంట గదిలోకి అడుగుపెట్టింది. కుందేలు ఎన్నో రోజుల నుండి దాచుకున్న వెన్న, నెయ్యి శుభ్రంగా తినేసి నాలుకతో పెదవులు తడుపుకుంటూ వెళ్లిపోయింది.

పిదప తోడేలు, నక్క కలిసి వచ్చాయి. మంచంలో దిగులుగా పడుకున్న కుంధేలును చూసి, "నీకు ఎప్పట్నుంచో చెబుతున్నాం. ఆ దుంపలు, పచ్చిగడ్డి మానేసి, మాలా మాంసం తినమని. మేం చూడు. మాంసం తిని ఎంత దృఢంగా వున్నామో. సరేగానీ, మా కోసం ఏం దాచి వుంచావ్?" అని ఇల్లంతా వెతుక్కోసాగాయి. వాటికి చిన్న మాంసం ముక్క కూడా దొరకలేదు. "ఇంత పెద్ద అతిథులం. అంత దూరం నుంచి పనిగట్టుకొని నీ కోసం వస్తే కనీసం ఒక్క కోడి పెట్టనైనా కోయించలేదు. అతిథి మర్యాద అనలే తెలీదు'' అని కుందేలును విసుక్కుంటూ కోపంగా వెళ్లిపోయాయి. అవి అలా వెళ్తుంటే పెద్ద పులి ఎదురైంది. కుందేలు ఇంటికే బయలుదేరిందని గ్రహించి తోడేలు పులితో, "అక్కడ ఏముందని వెళ్తున్నారు. వెళ్లినందుకు ఒక బొక్క కానీ, ఒక ముక్క కానీ దొరకలేదు. మనకంటే ముందు వెళ్లిన జంతువులు అన్నీ తినేశాయట. అతిథి మర్యాదలు చేయడానికి కుందేలు మంచం మీద నుంచి లేచేలాలేదు. రెండు రోజుల్లో అదే లేచి తిరుగుతుందిలే. ఎందుకూ వెళ్లడం దండగ" అంది వ్యంగ్యంగా.

"అంతేనా? దాని దగ్గరకు వెళ్లి సమయం వృధా చేసే బదులు, ఒక జంతువునైనా వేటాడి ఆకలి తీర్చుకుంటా" అని వెనక్కు మళ్లింది.

చివరిగా కుందేలు పాత స్నేహితురాలైన తేనెటీగ వచ్చింది. అది వస్తూనే రెండు జాడీల నిండా తేనెను మోసుకొచ్చింది. కుందేలు చేయి పట్టుకుని చూసి, "అమ్మో! ఎంత జ్వరమో. డాక్టర్‌ని పిలుచుకొస్తా'' అని రివ్వున ఎగిరి ఎలుగుబంటి ఇంటికి వెళ్లింది. దాని చేతిలో డబ్బులుంచి, ''అర్జంటుగా వచ్చి, మా స్నేహితునికి వైద్యం చేయాలి. ఎంత ఖరీదు మందులైనా ఫర్వాలేదు. డబ్బులు నేనిస్తాను. కానీ మా వాడికి త్వరగా నయం కావాలి" అని చెప్పింది. 'సేవలు చేయడానికి నేనున్నాను' అని భరోసా ఇచ్చింది.

ఎలుగుబంటి డాక్టర్ తేనెటీగ వెనకాలే ఇంటికి వచ్చి కుందేలును చూసి, మంచి మందులిచ్చింది. రెండురోజుల్లో జ్వరం పూర్తిగా తగ్గిపోయి మామూలుగా చెంగు చెంగున నడవసాగింది కుందేలు. అడవిలో తిరిగేటప్పుడు ఎవరైనా కలిస్తే కుందేలు ఏం చెబుతుందో తెలుసా. "నాకు చాలామంది స్నేహితులున్నారు. కానీ నిజమైన ప్రాణ స్నేహితుడు మాత్రం తేనెటీగే" అని.

★



ఎవరో చెప్పుకోండి!

హాయ్ చిన్నారులూ... గత వారపు మేజిక్ బావుందా. బెకబెకల నోళ్లను స్కేల్‌తో కొలిచారా? ఏం తెలిసింది? రెండూ సమానం అనేనా. సరే ఈ వారం మీకోసం ఓ బొమ్మ వచ్చింది. అందులో ఎవరున్నారో చెప్పకోండి చూద్దాం. ఊ గబాల్న చెప్పాలి. ఇంతసేపా? 'ఆ... మాకు తెలిసిపోయిందిలే.



ఈ సారి గెలుపు మాదే. ఆ బొమ్మలో ఓ తాతయ్య వున్నాడు' అంటున్నారు కొందరు చిన్నారులు. కానీ మీరు సగం మాత్రమే కరెక్టుగా చెప్పగలిగారు. అందులో ఒక్క తాతయ్యే కాదు. ఇంకా ఎవరో వున్నారు. సరిగ్గా చూసి చెప్పండి. 'ఇంకా ఎవరో వున్నారా? ఎవరబ్బా! ఉహూ.... మేం చెప్పలేం' అంటున్నారు మరి కొందరు నేస్తాలు. సరే మీరు 'పప్పులు ఉడికాయి' అన్న తర్వాత చెప్పక తప్పదుకదా. ఆ బొమ్మలో తాతయ్య వున్నాడు. ఇంకా .. ఓ అమ్మాయి కూడా వుంది. కావాలంటే ఇప్పుడు చూడండి. తాతయ్య కన్ను మీది వెంట్రుకలే ... ఆ అమ్మాయి నుదుటిమీద జుట్టులా కనిపిస్తాయి. అవునా! మరయితే ఆలస్యమెందుకు? మీ స్నేహితులకు కూడా చూపించి అడగండి.

చిన్నారి చిత్రకారులు



కోట సునీత, బి.అనూష,
7వ తరగతి,
నవోదయ ట్యుటోరియల్స్,
మంచాల.



సముద్రాల విద్యాచరణ్,
ఆక్స్‌ఫర్డ్ పబ్లిక్‌స్కూల్,
కమలాపూర్,
కరీంనగర్.

సిహెచ్.నరేష్,
నేలపట్ల,
నల్గొండ

ఎం.వినయ్‌కుమార్,
10వ తరగతి,
గవర్నమెంట్ హైస్కూల్,
కనిగిరి.

చుక్కలు కలపండి



క్విజ్-98

1. చార్లీ చాప్లిన్ విగ్రహం ఎక్కడ వుంది?
   ఎ. లండన్ బి.న్యూయార్క్
2. భాగ్యనగరం(హైదరాబాదు)ను నిర్మించినదెవరు?
   ఎ. కులీకుతుబ్‌షా బి. అక్బర్
3. 'క్యూ' అనే పదం ఏ ఆటకు సంబంధించినది?
   ఎ.కోకో బి. బిలియర్డ్స్
4. మరుగుజ్జు రూపంలో ఇళ్లల్లో పెంచుకునే పెద్ద వృక్షాలను ఏమంటారు?
   ఎ. గెరసొప్పా బి. బోన్‌సాయ్
5. స్వేచ్ఛా విగ్రహం ఎక్కడ వుంది?
   ఎ. న్యూయార్క్ బి.వాషింగ్‌టన్ డిసి
6. బార్టర్ సిస్టమ్ అంటే ఏంటి?
   ఎ. వస్తు మార్పిడి బి. విభజించి పాలించడం
7. వాతావరణ పీడనంలోని ఆకస్మిక తగ్గుదల దేనిని సూచిస్తుంది?
   ఎ. తుఫాను బి. జడివాన
8. 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' గేయ రచయిత ఎవరు?
   ఎ. రవీంద్రనాథ్‌ఠాగూర్
   బి. శంకరంబాడి సుందరాచార్య
9. 'గిర్' అడవి వేటికి ప్రసిద్ధిచెందినది?
   ఎ.నెమళ్లు
   బి.సింహాలు



10. ఈ ఫొటోలోని వ్యక్తి ఎవరు?
    ఎ.ధనరాజ్ పిళ్లే బి.దిలీప్ టిర్కే

క్విజ్ 97కు జవాబులు

1. చెట్లు 2. పట్టు 3. టీ, కాఫీ 4. రోమ్ 5. మొదటి నరసింహుడు 6. అబుల్ ఫజల్ 7. 2 8. దక్షిణ ఆఫ్రికా 9. జవహర్‌లాల్‌నెహ్రూ 10. పి.సుశీల

క్విజ్ 96కు సరైన సమాధానాలు రాసిన వారు :

పి.సుజాత, 9వ తరగతి, బురుజుపల్లి, ప్రకాశం. **డి.విజయలక్ష్మి**, 9వ తరగతి, జడ్‌పిహెచ్ స్కూల్, లక్ష్మినగర్, మెదక్. **వి.మల్లిఖార్జునరావు**, 6వతరగతి, **వి. సుబ్బారావు**, 8వ తరగతి, పార్వతీపురం, విజయనగరం.**పి.కాశీ**, 6వ తరగతి, నల్గొండ. **డి.ఉమామహేశ్వరి**, 10వ తరగతి, మేడికొండూరు, గుంటూరు. **ఎల్.వెంకన్న**, 9వ తరగతి, విజయనగరం.

కలం స్నేహం

పేరు: ఎస్.వెంకటరమణ,
వయసు : 14 సం॥
చదువు : 10వ తరగతి
హాబీలు : క్రికెట్ ఆడడం, స్నేహం చేయడం, స్టాంపులు సేకరించడం.
పూర్తిచిరునామా:ఎస్.వెంకటరమణ, మునివంపుల, రామన్నపేట, నల్లగొండ-500018

పేరు:పి.పరశురాములు,
వయసు : 15సం॥
చదువు : 10వ తరగతి
హాబీలు : క్రికెట్ ఆడడం, ప్రజాశక్తి చదవడం, టీవీ చూడడం.
పూర్తి చిరునామా : పి.పరశురాములు, సన్నాఫ్ బుచ్చిరాములు, సుభాష్‌నగర్, కల్వకుర్తి.



చిత్రాంగుని కథ

"అప్పుడు నేను ఆరు నెలల చిన్నదాన్ని. నా మిత్రులతో ఆడుకుంటున్నాను. సరిగ్గా ఆ సమయంలో ఓ వేటగాడు నన్ను చూశాడు. వలపన్నాడు. మంచి పచ్చిక తెచ్చి ఒక పొద వెనుక పెట్టి దాక్కున్నాడు. నేను నా తోటి లేళ్లను వదిలి... చెంగు చెంగున ఎగురుతూ వెళ్లి ... ఆ పచ్చికను చూశాను. బాగా లేతగా నవనవలాడుతూ నోరూరించింది. ఎంచక్కా తినడం మొదలెట్టాను. కాని కాసేపటికే అక్కడ పన్నిన వలలో చిక్కుకు పోయాను. దాంతో నాకు చాలా భయమేసింది. నా స్నేహితులను పిలిచాను. కానీ అప్పటికే అవి పారిపోయాయి. మిత్రులకు దూరంగా వచ్చినందుకు మంచి శాస్తే జరిగిందని కుమిలికుమిలి ఏడ్చాను.

కాసేపటికే వేటగాడు నా దగ్గరకు వచ్చాడు. అతనిని చూసి భయంతో వణికిపోయాను. వాడు నన్ను ఏమీ చెయ్యలేదుకానీ... నా మెడకు ఓ తాడు కట్టి భుజం మీద ఎక్కించుకుని తీసుకెళ్లాడు. తీసుకెళ్లి ఏం చేశాడో తెలుసా? ఆ దేశపు రాజుగారి కుమారుడికి నన్ను బహుమతిగా ఇచ్చాడు.

ఆ రాజకుమారుడు నన్ను తన సేవకులకు అప్పగించాడు. 'ఈ లేడి చూడచక్కగా వుంది. నాకు నచ్చింది. దీనికోసం ఓ కుటీరం నిర్మించండి. మంచి తిండి పెట్టండి' అని వారికి ఆజ్ఞలు జారీ చేశాడు. మెల్లమెల్లగా నేను ఆ సేవకులకు మచ్చిక అయ్యాను. వాళ్లు నా మెడలో బంగారు గజ్జెలు కట్టారు. రాకుమారుడు చెప్పడం వల్ల నా మెడకు వున్న తాడును తీసేశారు. దాంతో నేను స్వేచ్ఛగా ఎగురుతూ గజ్జెల చప్పుడు విని సంతోషించేదాన్ని. ఎంతో హాయిగా ఆడుకునేదాన్ని పచ్చిక మేసేదాన్ని కొలనులోని స్వచ్ఛమైన నీటిని తాగేదాన్ని.

ఇలా వుంటే బాగానే వుండేది. కానీ ఓరోజు నాకు పట్టణం అంతా తిరిగి చూడాలనిపించింది. వెంటనే బయటకు వెళ్లాను. బంగారు గజ్జెలు కట్టుకుని చెంగుచెంగున ఎగురుతున్న నన్ను చూసి పిల్లలు ఆటపట్టించసాగారు. పట్టుకోవాలని చూశారు. కానీ ఈ లోగా రాజప్రసాదంలో నేను కనపడడంలేదని తెలుసుకుని వెతుకులాట మొదలెట్టారు. చివరకు ఎలాగో నన్ను పట్టుకున్నారు. రాకుమారుడి గది బయట స్థంభానికి బంధించారు.

ఆ రోజు రాత్రి ఆకాశానికి నల్లటి రంగు పులిమినట్టు తయారైంది. కాసేపటికే వర్షం మొదలైంది. 'ఆహా! చల్లటి గాలి. తుంపరల వర్షం. బయట తిరిగితే ఎంత బాగుంటుందోకదా. అదే అరణ్యంలో వుంటే నా స్నేహితులతో కలిసి చిరుజల్లులో తడుస్తూ ఎగురుతుండేదాన్ని' అనుకున్నాను. సరిగ్గా అప్పుడే రాకుమారుడు తన భటుడితో కలసి అటుగా వచ్చాడు. నా మాటలు విని 'ఏంటి ఈ మాటలు ఎవరు మాట్లాడారు? ఇక్కడ ఈ లేడి తప్ప ఎవరూ లేరే!' అన్నాడు.

రాకుమారుడు మరునాడు ఈ విషయాన్ని జ్యోతిష్యునితో చెప్పాడు. ఆయన మానవభాషలో మాట్లాడే జంతువులు ఇంట్లో వుండడం ప్రమాదకరమని చెప్పాడు. దాంతో నన్ను తీసుకొచ్చి అడవిలో వదిలిపెట్టారు. సంతోషంగా అడవిలో తిరుగుతున్న నన్ను ఓ వేటగాడు తరుముకుంటూ వచ్చాడు. సమయానికి మీరు నన్ను కాపాడారు. తిరిగి ఇప్పుడు మరలా ఈ వలలో చిక్కుకున్నాను. మీ సహాయం వలన బతికి బయటపడ్డాను. ఈ పసి వయసులోనే ఇన్ని కష్టాలు అనుభవించాను. ఇక ముందు ముందు మరెన్ని చూడాలో" అని లేడి నిట్టూర్చింది. చిత్రాంగుని కథ విని లఘుపతనకుడు, హిరణ్యకుడు కూడా నిట్టూర్చారు.

'సరే. మంధరుడు మనకోసం నిరీక్షిస్తుంటాడు. మనను చూసే వరకు అతగాడు బాధపడుతూనే వుంటాడు. పదండి వెళదాం' అనుకుని అన్నీ కలిసి ముందుకు కదిలాయి.

చూస్తే బికారి
నోటినుండి కవితా ఝరి

పిడుగు సుబ్బరాయుడు

ఆఫీసు పని ప్రారంభమవుతున్న సమయమది. నేనూ నా మిత్రుడు మట్టయ్యా ఆఫీసులో పనిచేసే మరి కొంత మంది అట్లా బయటికెళ్ళాం టీ తాగొద్దామని. సరదాగా మాట్లాడు కుంటూ మౌర్యా ఇన్ సర్కిల్ వద్ద టీ ఆర్డరిచ్చాం. ఆరోజు పనిగురించి మేమందరం మాట్లాడుకుంటుండగా పక్కనే సిగరెట్ల కొట్టు దగ్గర ఒకాయన ఏదో మాట్లాడుతూ కనిపించాడు. మేము అతని వైపు చూడగానే వెంటనే మావద్దకు వచ్చాడు. అంతకు ముందే పరిచయమున్న వ్యక్తిలా నమస్తే పెడుతూ మమ్మల్ని పలకరించాడు. మాతోపాటు ఆయనకూ టీ ఆర్డరిచ్చాం. అంతే వెంటనే ఆయన నోరు తెరిచాడు.

పంటల్ని పండించి బతుకుతున్న వాళ్ళం..
మా బతుకులను ఎండగొట్టుకుంటున్న వాళ్ళం..
వరిగింజల్ని తింటున్న వాళ్ళం..
గిట్టని సేద్యంతో వరికంకుల్లా తలదించుకుని చచ్చి బతుకుతున్న వాళ్ళం.

అంటూ ముగించాడు..

అప్పటికే రైతుల కష్టాలు పత్రికల్లో కథలు కథలుగా రాసే మేమంతా ఆయనవైపు తిరక్క తప్పలేదు. అప్పటికే ఆ వ్యక్తిని ఎక్కడో చూసిన జ్ఞాపకంతో మట్టయ్య ఆయనను ఏదో అడగబోయాడు. అంతలోనే ఆయన మళ్ళీ నోరుతెరిచాడు.

వేసుకుంటావు రోజుకో పెగ్గు..
కానీ నీకై పరిచింది ఆమె రగ్గు..
నీ ఇంటి ముంగిట వేసింది ముగ్గు..
నీ పిల్లలకు పెట్టింది కాస్త ఉగ్గు..
ఆమెను బానిసగా చూడడం సిగ్గు..సిగ్గు.

అంటూ కాసింత సమయం కూడా తీసుకోకుండా అనుకున్నదే తడవుగా ఆయన చెబుతున్న మాటలకు మేం అక్కడనుండి అంత తొందరగా కదలలేక పోయాం. వెంటనే మట్టయ్య అందుకున్నాడు. మీపేరేమన్నా? అంటూ పలకరించాడు. పేరులో ఏముందిలే గానీ అంటూ మళ్ళీ అందుకున్నాడు.

దోపిడీలను కళ్ళున్నా చూడలేని వాళ్ళు..
వాగ్దానాలను చెవులున్నా వినలేని వాళ్ళు..
కుంభకోణాలను నోర్లున్నా ఎదిరించలేని మూగవాళ్ళు..
గుండెకాయే కాదు తలకాయలూ లేని ఒట్టి మొండాలు మన ఓటర్లు.

అంటూ ఆపి గుటక మింగి మళ్ళీ అదే ధోరణి.

శంకుస్థాపనలని ప్రత్యక్షంగా మీరు కొట్టే టెంకాయలు..
పరోక్షంగా ప్రజల నెత్తిపై కొట్టే మొట్టికాయలు..
ప్రత్యక్షంగా రిబ్బన్ను కట్ చేయడం అది ఓపెనింగ్ సెలబ్రేషన్..
పరోక్షంగా ప్రజల జేబులు కట్‌చేయడం రన్నింగ్ అడ్మినిస్ట్రేషన్.

అప్పటిదాకా ఓపిక పట్టిన మట్టయ్య ఇంక ఆగలేక పోయాడు. అన్నా మీరు హైదరాబాదులో కవిత చదివారు కదూ. మీపేరు స్వరూప్‌కుమార్ కదూ. ఏమిటిలా ఇక్కడున్నారు. అన్నాడు. "అవున్సార్

నాపేరు స్వరూప్ కుమారే..
నాఊరిక్కడికి దగ్గరే..
రోజంతా గడిచేదిక్కడే..

అంటూ కవితా ధోరణిలోనే సమాధానం చెప్పాడు.

వెంటనే మట్టయ్య "అన్నా ఆరోజు ఈయన చదివిన కవితకు హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన 'జనకవనం' కవిసమ్మేళనంలో వందలమంది కవులనుంచి మంచి స్పందన లభించింది." అన్నాడు. "అవున్సార్ "పల్లె" కవితను చదివాను అంటూ

పల్లె..
చింతామణి చేతిలో దోపిడీకాబడిన సుబ్బిశెట్టిలా
పట్టణం చేతిలో మా పల్లె..
కష్టజీవుల కడుపులేగాదు, పట్టణాలలో నోర్లు తెరిచిన
గోదాముల కడుపు నింపేదే మా పల్లె..
నిలబెడుతుందీ.. కూలుస్తుందీ.. ఢిల్లీ పార్లమెంటును
మా పల్లెలోని ఆ మర్రిచెట్టు..
ఆ గద్దెరాయి న్యాయాలు చెప్పే మామాజీ జడ్జిగారి సీటు..
పెద్దరెడ్డిగారి ఎద్దులబండి బెంజికారై ..
చిన్న చిన్న బుల్లికార్లను ఓవర్‌టేక్ చేస్తుంది
ట్రాఫిక్ రూల్స్‌లేని మా పల్లెలో..
ప్రజలను ఒక తాటిపై నడపలేని ఈ ప్రభుత్వాలకన్నా
పశువులను ఒక దారిలో నడిపే మా ఊరి పశువుల కాపరే మిన్న..
కుటుంబంలాంటి మా పల్లె..
ఓట్లకటొట్లవల్ల కురుక్షేత్రంగా మారుతోంది
పాడిపంటలతో శోభిల్లే మా పల్లె తల్లి..
గిట్టుబాటులేని ధరలూ, మోసకారులైన దళారీలూ
వ్యాపారుల చేతిలో
గొంతు తెగిపడిన కోడిపిల్లలా మా పల్లె..

ఇలా గబగబా వాయించేశాడు. ఆ తరువాత కాస్త గసపెడుతూ జనకవనంలో తన కవితకు వచ్చిన

స్పందనను చెప్పాడు. తన కవిత్వానికి ఆదరణలేదని వాపో యాడు. కర్నూలు లోని లోకల్ పత్రికలకు తాను చాలా కవితలు రాశానని చెప్పాడు. కవులకు, సాహిత్యానికి ఆదరణే లేదని స్పష్టంచేశాడు. ఆయన గురించి ఇంకా తెలుసుకోవాలనుకున్న నేను ఆలస్యం చేయకుండా ఆఫీసుకు తీసుకుపోయాను. ఆయనకు సంబంధించిన చాలా విషయాలు తెలుసుకున్నాను.

స్వరూప్‌కుమార్ సొంతూరు కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు. తమది వ్యవసాయక కుటుంబమనీ, పెద్దబూసయ్య, మణెమ్మా తల్లిదండ్రులనీ చెప్పాడు. తాను ఇంటర్ చదివేటపుడే అలిశెట్టి ప్రభాకర్ కవితలు తనకు స్ఫూర్తిగా నిలిచాయనీ వివరించాడు. నన్నూరులోని లైబ్రరీలో డా..సి.నా.రె., శ్రీశ్రీ వంటివారు రాసిన కవితలు ఇష్టంగా చదివేవాడినని చెప్పాడు. కట్నం తీసుకోకుండా తాను సరస్వతిని వివాహం చేసుకున్నాననీ, తన తండ్రికి తానంటే ఇష్టం లేదని అన్నాడు. ఈ కోవలో తన తండ్రికీ, తనకూ కుదరకపోగా ఆస్తికోసం కోర్టుకెళ్ళగా తనకు అన్యాయం జరగడంతో తన తొలి కవితను ఇలా రాశానన్నాడు.

న్యాయాన్యాయాలు విచారించే ఓ త్రాసు
ధర్మాధర్మాలను నిరీక్షించే ఓ తరాజు
నాగత్రాచులను వదలి గోమాతలను బంధిస్తున్నావా నీవు
రాజకీయం, ధన బలం ముందు మొగ్గుతుంది నీ త్రాచు
నల్లకోటు, ఎర్రటోపీ, ఖద్దరుబట్టా నిన్నిలా మొగ్గిస్తున్నాయి
ఏదో ఒకరోజు నీ త్రాసు ముందు నాగత్రాచుల విషాన్ని తూచక తప్పదు. ఇది సత్యం.

ఇలా రాజకీయం, సమకాలీన విషయాలు, కుంభకోణాలు, జనజీవనం, గ్రామీణజీవితం, నిరుద్యోగం, కునారిల్లుతున్నరైతాంగం వంటి అంశాలపై సుమారు వంద కవితలు రాసినట్లు చెప్పాడు. నోరుతెరిస్తే శ్రీశ్రీ కవితల సరసన నిలిచే ఇలాంటి కవితలు చదివిన స్వరూప్‌కుమార్ ఇంతకీ ఏం చదివారో తెలుసా. సాహిత్యానికి ఏమాత్రం సంబంధంలేని ఎం.పి.సి (ఇంటర్)ని 1977లోనే డిస్కంటిన్యూ చేశాడు. 1978లో తాగుడును సరదాగా తీసుకున్నాననీ, తరువాత అలవాటయిందనీ, చివరకు దానికి బానిసనయ్యాననీ వివరించాడు. కర్నూలు నగరంలో రోడ్లపై బికారిలా కనిపించే స్వరూప్‌కుమార్ నోరు తెరిస్తే కవితాఝురి మారుమోగుతుంది మరి. ✦

వధూవరులకు జరిగే పెండ్లి తంతు మన సమాజంలో పెద్ద కుటుంబ గౌరవంగా భావింపబడుతున్నది. తమకున్న ఐశ్వర్యాన్ని అధికారాధిక్యతను చూపించుకోవటానికి వధూవరుల కుటుంబాలు ఈ సందర్భాన్ని వాడుకుంటాయి. ఇక ఎన్నికలు వచ్చాయంటే పెండ్లి కార్యక్రమం చిన్నపాటి ఎలక్షన్ ప్రచారసభగా మారిపోతుంటుంది. అయినా ఈ కాలంలో ఏ సభ అయినా సాహిత్యం, కళలకు సంబంధించినవి అయినా సరే "ఫలానా వాళ్ళకే ఓటు వెయ్యండి" అనే నినాదాలతో ఉపన్యాసాలు, కృతజ్ఞతాభిభాషణలు సాగుతుంటాయి – అని ఆలోచిస్తున్నాను. లలిత హడావిడిగా చేతిలో పేపరుతో ప్రవేశించింది. "సుశ్శీ! చూశావా! ఒక గొప్ప పారిశ్రామికవేత్త కొడుకు పెండ్లి ఎంత గొప్పగా చేస్తున్నాడో!" లలిత ఆ పేపరును నా ఒడిలో పడేసింది. పేపరు తీసి ఆ వార్త మీద నా చూపులు సారించాను.

ముదిగంటి సుజాతారెడ్డి

మహా వివాహాలు

"పదివేలకు పైగా అతిథులు ఆ పెండ్లికి అదీ ఐదు రోజుల వేడుకలతో జరిగే పెండ్లి! అతిథుల్లో పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులే కాక సినిమా స్టార్‌లు మోడల్స్ కూడా వున్నారు. కొత్త కొత్త మోడల్స్ కారుల్లో అతిథులను వాళ్ళ అతిథి గృహాలకు చేరవేస్తున్నారు..." పేపరు చదివి తలపైకెత్తి లలిత వైపు చూశాను.

"అబ్బ! పెండ్లికింత ఆర్భాటాలు ఎందుకు చేస్తారో నాకు అర్థం కావటం లేదే లల్లీ!" అన్నాను.

ఏముంది వాళ్ళ వాళ్ళ "షాన్" – గొప్పతనం చూపించుకోవాలని! మొన్న మన ఊర్లో కూడా పెండ్లి అయింది కదా! క్రికెట్ ఆటగాడు లక్ష్మణ్‌ది. ఆ పెండ్లి రిసెప్షన్‌కు కార్డులు సంపాదించాలని తిప్పలు పడ్డ వాళ్ళను చూశాన్నేను. ఆ కార్డులను ఎట్లనో అట్ల సంపాదించాలని వాళ్ళ ఆరాటం. సంపాదించడమొక గౌరవం సవాల్‌గా మారింది వాళ్ళకు. దానికోసం ఎందరినైనా ఆశ్రయించి ఇన్విటేషన్ కార్డులను సంపాదించాలని తాపత్రయ పడే వాళ్ళను చూస్తే పాపం అనిపించిందే! ఇకపోతే మొన్ననే ఓ సినిమా తార అచ్చం రాజకుమారి లాగా ఉదయపూర్ ప్యాలెస్ హోటల్లో పెండ్లి చేసుకుంది. ఈ ఆర్భాటాలన్నీ డబ్బు దండుగ పనులు కాదా సుశ్శీ!" అంది లలిత.

"పెండ్లి అనేది కుటుంబ వ్యవహారం. ఇంకా ఎక్కువ చెప్పాలంటే పెండ్లి కొడుకు పెండ్లి కూతుర్ల వ్యవహారం. కాని పెండ్లి అనేది ఒక పబ్లిక్ ఫంక్షన్‌గా మార్చటం బాగా లేదు. ఎవరైనా సరే! – పారిశ్రామికవేత్తలు గాని రాజకీయ నాయకులుగాని సినిమాతారలు గాని ఆటగాళ్ళుగాని ఎవరైనా గాని పెండ్లిని తమ వ్యక్తిగత వ్యవహారంగా భావిస్తే బాగుంటుంది. ఇక ఫ్యాన్స్ అనే వాళ్ళుంటే లేదా ఇటువంటి ''మహావివాహా''లను గురించి తెలుసుకోవాలనుకునే వాళ్ళుంటే పత్రికల వాళ్ళు తంటాలు పడి సేకరించిన సమాచారాన్ని తీసిన ఫొటోలన్ను పత్రికల్లో చూసి సంబరపడ్తారు. కాని ఈ విధంగా రాజులు మహారాజుల్లా వేలమంది అతిథులతో పెండ్లి చేయటం ఈ ప్రజాస్వామ్య యుగంలో ఒక నేరమేమో అనిపిస్తుంది నాకు" అన్నాను చాలా ఆవేదనపడ్తూ.

"అంతటితో ఆగదుగద సుశ్శీ! వాళ్ళను చూసి మధ్యతరగతి వాళ్ళు కూడా తమ పిల్లల పెండ్లి గొప్పగా జరగాలని అనుకుంటారు. లేనిపోని ఖర్చులు పెడ్తారు. మా మేనత్త కూతురు తన కొడుకు పెండ్లిలో మాకు కట్నమేమీ ఇయ్యొద్దు గాని పెండ్లి మాత్రం ఘనంగా చేయాలని మొదటే చెప్పేసింది. లైట్లు పూల అలంకరణలకే కోటి రూపాయలు అయ్యాయట. ఇక హాలు, కుర్చీలు – అవే సింహాసనాలలాంటి కుర్చీలు, భోజనాలకు ఎంత ఖర్చు అయిందో తెలియదు!" అంది లలిత. "ఇదంతా అవసరమా అనిపిస్తుంది లల్లీ! ఉన్నవాళ్ళేమో ఆనందంగా పెడ్తారు. కాని లేనివాళ్ళు పెట్టాలి అంటే తలకు మించిన భారమే కద! అయినా పెండ్లి అంటే దగ్గరి వాళ్ళు – బంధువులు, స్నేహితులు ఒక్కచోట చేరి ఆనందిస్తూ జరగాల్సిన తంతు, కాని వేలకొద్ది జనం ముందు వధూవరులకు పరిచయమే లేని వాళ్ళముందు జరగాల్సింది కాదు. అసలు ఇటువంటి పెండ్లిళ్ళ ఖర్చుకు జంకు కావచ్చును ఆడపిల్ల పుడ్తేనే భయపడుతున్నారు తల్లిదండ్రులు" అన్నాన్నేను చిరునవ్వుతో.

లలిత కూడా నవ్వింది పెద్దగా.

అవునే! నువ్వన్నది నిజమేనేమో! ఆడపిల్ల పుట్టింది అనగానే మొదటి ప్రశ్న తల్లిదండ్రుల మెదడులో పుట్టేది – అయ్యో! దీని పెండ్లి ఎట్లా చేస్తామో! అన్నదే. ఆడపిల్ల అంటే కలిగే భయానికి అయిష్టతకు ఇదే పెద్ద కారణమేమో!" నవ్వాపుకుంటు అంది లలిత గంభీరంగా. ✦

దిక్కుమాలిన కథ...

- లక్ష్మి

అందరూ బావుండాలని-

ఏ కొందరో కోరుకుంటారు!

ఆ కొందరికీ చేతులు జోడించాలి!

వాళ్ళకి స్వపర భేదాలుండవు. వాళ్ళకి రాగద్వేషాలుండవు. వాళ్ళకి ఈర్ష్యగానీ అసూయగానీ వుండవు!

ఇల్లాంటి రుగ్మతలు ఏవీ లేని కారణంగా-

ఆ కొందరు మాత్రమే -

అందరూ బావుండాలని కోరుకుంటారు!

నేల మీద బతుకుతున్న జనాభాలో ఆ కొందరు ఎంత శాతంలో వుంటారనే లెక్క అడక్కూడదు! ఆ లెక్క స్వల్పంగా - అతి స్వల్పంగా వుంటుంది!

సభల్లో మాత్రం -

అందరూ బావుండాలని వక్తలందరూ చెబుతారు!

అంతేగానీ -

కొందరే బావుండాలనే 'కోరిక'ను బయటపెట్టరు!

ఎవరాకొందరని ఎవరైనా అడిగితే ఆ వక్త ఇబ్బంది పడతాడు. నేనూ నా మనుషులని నిజం చెబితే సభకి విచ్చేసిన జనం ఓర్చుకోలేరు!

చెప్పులు విసురుతారు!

రాళ్ళవర్షం కురుస్తుంది!

వేదిక దిగమని ఆర్తనాదాలు చేస్తారు. ఆర్తనాదాలు చేసేవాళ్ళు కూడా వక్త వైపు మనుషులే!

వాళ్ళు వేదికలెక్కరు!

ఎక్కినా తన మాదిరి పచ్చి నిజాలు చెప్పరు!

అందువల్ల చెప్పులూ రాళ్ళూ వాళ్ళకి దూరంగా వుంటాయి. ఏతావాతా అందరూ బావుండాలనే మాట - మాటమాత్రంగానే వినిపించి మాటల్లోనే బతుకుతూ వుంటుంది! అది రూలు!

అందరూ బావుండాలనే సిద్ధాంతంలో అనేకమైన ఇబ్బందులున్నాయి.!

అందర్లో -

మనకి గిట్టని వాళ్ళుంటారు!

మన విరోధులుంటారు!

మనకులం కానివాళ్ళు... మన మతం కాని వాళ్ళు కూడా వుంటారు!

వాళ్ళు కూడా అందర్లాగా బావుంటే ఏం బావుంటుంది? మనిషిగా పుట్టి మనుషుల మధ్య బతుకుతున్న మనిషికి ఇలాంటి ఫీలింగులు తప్పవు. 'ఫీల్‌గుడ్' అని మంత్రం చదివినంత మాత్రాన 'పరిస్థితి' బాగుపడిపోతుందా?

విషయాన్ని జటిలం చేస్తున్నాను కాబోలు!

సింపులుగా వివరిస్తాను!

పదిమంది మధ్య బతుకుతున్నప్పుడు - అందర్తోనూ మంచి సంబంధాలు పెట్టుకోవాలి!

అదెప్పుడు సాధ్యపడుతుంది?

మీరూ నేనూ మనందరం ఒకే పడవలో వుంటే ఫర్లేదు. మాది నాటు పడవ. మీది గోటు పడవ. మా పడవకి వేగం తక్కువ. మీ పడవకి వేగం ఎక్కువ. మా పడవకి షోకులుండవు. మీ పడవకి అన్నీ షోకులే!

అందువల్ల -

మేము మా పడవలో కూచున్నా - మా చూపు మాత్రం మీరెక్కిన గోటు పడవ మీదే వుంటుంది? మాకు లేని సౌఖ్యం మీకు సొంతమైనందుకు గుండె బరువెక్కుతుంది!

ఇలాంటి పరిస్థితుల్లో-

అంతా బావుందని ఎట్లా అనుకుంటాం?

మా యింటో వున్న అట్టపెట్టె అడుగున పది రూపాయల నోటు దాచి పెట్టుకున్నందుకు సంతోషించడం కంటే - పక్కింటి పార్వతమ్మ గారు పోపుల డబ్బాలో వంద కాగితం మడత పెట్టిందని తెలుస్తే కుళ్ళుకు ఛస్తాను!

ఆ మాటకొస్తే -

ఓర్వలేని తనం నా ఒక్కదానికే పరిమితమని అమ్మలక్కలు చెవులు కొరుక్కుని తృప్తి పడటం ఆరోగ్యానికి మంచిదికాదు. వెతుక్కునే నేర్పు వుండాలేగాని ఈ జబ్బు అందర్లోనూ వుంటుంది!

కొందర్లో హెచ్చు స్థాయిలో వుంటే కొందరికి తక్కువగా వుంటుంది. అంతే తప్ప - తనకి ఓర్వలేని తనం అసల్లేదని బోర్డు కట్టుకున్నంత మాత్రాన ఆ ఇంటికి హారతి పట్టడం తొందరపాటే అవుతుంది!

మా శ్యామల అత్తగారి గురించి చెప్పాలి!

డెబ్బయ్యేళ్ళ పెద్దావిడ. దిట్టంగా వుంటుంది. కృష్ణా రామా అనుకుంటో ఇంటో కూచోవలసిన వయస్సు.

కానీ కూచోదు!

చుట్టు పక్కల వాళ్ళందర్నీ పలకరించి వస్తేనే గాని ఆవిడకు పొద్దుపోదు. ఈ పరామర్శతో ఆవిడకు కీడు వార్తలు ఎన్ని చెవిని పడితే అంత సంతోషిస్తుంది!

అత్తా కోడళ్ళు మాటా మాటా అనుకునే ఇంటిని పనిగట్టుకుని వెతుక్కుంటుంది. ఆ ఇంటికి వెళ్ళి అక్కడ సెటిలవుతుంది!

మాయదారి కోడళ్ళు అని అత్తకి మాట సాయం చేస్తుంది!

గయ్యాళీ అత్తలింతేనే నా తల్లీ అని కోడల్ని బుజ్జగిస్తుంది!

అత్తా కోడళ్ళ ఫిర్యాదులు విడివిడిగా శ్రద్ధగా వింటుంది. ఆ ఇంటో మరో రెండు రోజుల పాటు యుద్ధకాండ పెరిగేందుకు చేతనైన సాయం చేసి సొంత ఇంటికి తిరిగి వస్తుంది!

కలికాలం అంటో నడుస్తున్న కాలానికి బిరుదిచ్చి కడుపు నిండా భోం చేసి హాయిగా కునుకు తీస్తుంది!

ఏ రోజైనా -

సమస్తమైన ఇళ్ళూ ప్రశాంతంగా కనిపిస్తే -

ఆ రోజు ఆకల్లేదని అలుగుతుంది!

ఇట్లా సాగే ఆవిడ దిక్కుమాలిన దిన చర్యకి మొన్న సంక్రాంతి నాడు బ్రేకు పడింది! ఆ రోజు హడావిడిగా గుమ్మం దిగబోతుంటే - అత్తగారి కాలు మడత పడిందిట. ఆ దెబ్బతో ఆవిడ మంచమెక్కిందిట!

అత్తగారి కీడు వార్తల సేకరణా కార్యక్రమానికి అంతరాయం కలిగినందుకు మా శ్యామల సంతోషించిన మాట నిజమే గానీ - ఇప్పుడు ఆ డ్యూటీని శ్యామలకి అప్పగించి పని చూడమని ఆర్డరు వేసిందిట అత్తగారు!

ఏం చేయాలో తోచక శ్యామల నాకు ఫోన్ చేసింది!

పేపరు చదివి వినిపించమని సలహా యిచ్చేను! ✦

యాక్టింగ్ ఎలక్షన్స్

పచ్చబాబు కారు దిగి - గేటుదాటి ఇంట్లోకి అడుగుపెట్టి హడలిపోయాడు - వరండానిండా జనం... కాంపౌండులో పెద్ద అద్దాల అట్టహాసం... అదేం అర్థంగాక మెట్లెక్కి నోరు వెళ్ళబెట్టాడు. బామ్మర్ది సోమయ్య కుర్చీలో కాలుమీద కాలేసుకుని కూర్చుంటే అటొహాడు... ఇటొహాడు వాడి మొహాన్ని మూడువేపులా తిప్పుతున్నారు - చూస్తే వాడెదురుగా ఓ టీవీ కెమెరాలో నుండి మరోడు చూస్తూ చిటికెలు వేస్తున్నాడు.

రుక్మిణి

“లాభం లేదు బాస్... మీ ఫేసుకు మీసం అచ్చిరాదు. పీలమొహం. ఎంత నవ్వుతూ వాగినా అంతా ఏడ్చినట్లే వుంటుంది. పటు... పటండి....!” అట్లా అంటున్నాడా... సోమయ్య లబలబలాడే లోపున మరోడు సుతారంగా సోమయ్య భారీ మీసాన్ని బరబరా గొరికి పారేశాడు. చిన్న అద్దంలో తన పేడిమొహం చూసుకుని వాడు అక్కడున్న జనాల్ని బండబూతులకు తగులుకున్నాడు. ఇగ భరించలేని బాబుగారు వాడి వీప్మీద ఒకటి చరిచి హుంకరించాడు.

“గాడిదా... బాంచెత్... ఇల్లంతా ఈ గోలేందిరా... ఈ మేళమేంది.. పీనుగా... నేను లేనపుడు నువ్వూ మీ అక్కా కలిసి బయానా పుచ్చుకున్నార్రా... ఆఁ'' అని చిందులకు తగులుకున్నాడు. అంతలో పక్క గదిలో నుండి భార్యగారు గదిమిన అదురుకు గొంతులు తగ్గించి వెధవ నవ్వోటి నవ్వి మిర్రిమిర్రి చూశాడు.

“వీళ్ళంతా డైరక్టర్లూ... రైటర్లు... కెమెరా పనోల్లు... రేపు మీరు మీటింగుల్లో ఎట్లా మాట్లాడాలో... మొహం మోసం చేయటానికి ఎట్లా తిప్పాలో మీకు నేర్పుతారు. ఎందుకంటే రేపు ఎలక్షన్లలో జనాల్ని బాగా మోసపుచ్చే ట్రిక్కులు... రంకుమాటలు... గవీ... ముందుముందు అవసరపడుద్దని సోమయ్యనట్లా కూర్చోబెట్టా...

బాబుగారికి బహు ఆనందం వేసింది... “ఒహో... అచ్చా... కానియండి... మరి చెప్పవేం... బాగు..”! అని కుర్చీలో కూలబడ్డాడు. ఓ డైరెక్టరు నెమ్మదిగా చెవి కొరికేంత దూరంలో మూతిపెట్టి నెమ్మదిగా “మహిళా సోదరీ మణులందరికీ నమస్కారం అని ఓ మూడు రకాలుగా చెప్పి బాబుగారికి అట్లా చెప్పమన్నాడు. తర్వాత పెదవి విరిచాడు. ఓ బాక్సు తెరిచి దాన్లో నుండి గుబురు మీసాలు (పెద్దవి) తీసి బాబుగారి మూతికి కరిపించాడు.

“ఇది మరోరకమైన పద్ధతి.. దీనివెనక నుండి మీరు ఎవర్ని ఎన్ని తిట్టినా.. చెడామడా పొగిడినా ఎవడికీ అంతుబట్టదు.. లేటెస్టు హిందీ ఫ్యాషన్... ఆ...!”

బాబుగారికిదంతా చాలా సరదాగా వుంది. ఒకడు 'నడవడం ఎట్లాగో' నేర్పుతున్నాడు. ఒకడు ఫొటోగ్రాఫర్లకు ఎన్ని రకాలుగా ఫోజులివ్వాలో చెబుతుంటే - బాబుగారికి నీరసం వచ్చి చెవట్లు పట్టేశాయి. అయితే రేపు ఎన్నికల మీటింగులు... టీవీలలో ఇంటర్వ్యూలు తలుచుకుంటే ఒళ్ళంతా పరవశంతో పులకరించి పోయింది.



“సార్... మీరు తల నేల మీద ఆనించి కాళ్ళు పైకి పెట్టి ఓ గంటసేపు శీర్షాసనం వేయాలి. తర్వాత 80^{0}సెంటిగ్రేడు వేడి నీటిలో మీ కాళ్ళు బాగా కడుక్కోవాలి. ఎందుకంటే దానివల్ల మీకు ఓపికా... మానసిక స్థయిర్యం కలుగుతాయి. తర్వాత అయిసు నీళ్ళలో మునుగుట...

బాబుగారు హఠాత్తుగా మూర్ఛలోకి జారుకున్నాడు. అంతా గందరగోళం...!

* * *

“సార్.. అదేమిటో చెప్పండి?” టీవీ డైరెక్టర్‌గారు అడిగారు.

“పంది” బాబుగారు టక్కున సమాధానం చెప్పేశాడు.

“తప్పు... అదికుక్క... కుక్క... కుక్క.... కు... అంతే” అట్లా మీరు బాగా ప్రాక్టీసు చేయాలి!”

బాబుగారు బావురుమని నోరు తెరిచాడు.

“చెప్పండి సార్... ఆ గేటు దగ్గిర తారట్లాడుతున్నదెవరు?”

“అడుక్కుతిని దేబిరించే దౌర్భాగ్యుడు...” బాబుగారు టకీల్మని జవాబిచ్చాడు. డైరెక్టరు మందహాసం చేశాడు. “అతను మగధదేశపు యువరాజు.. అట్లా మన హైటెక్ సిటీకి షికారుకని వచ్చాడు.. రెండు-అతను మన కంప్యూటరు పరిశ్రమను కళింగరాజు సాయంతో కాశ్మీర్‌లో స్థాపించడానికి ఒప్పందాలకు తహతహలాడిపోతున్నాడు. అదీ అట్లా వాడి గురించి. మీకు తోచిన అయిదారు మాటలు అనర్గళంగా తొణుకూ బెణుకూ లేకుండా అబద్ధాలు వాయించండి!” అట్లా మరో రెండు గంటలు ఆ డైరెక్టరు వాగించడంతో ఒక దశలో బాబుగారికి వళ్ళు బాగా మండిపోయింది.

“నమస్కారం సార్...” గేటు బయట తొంగి చూస్తున్న దరిద్రుడు ధైర్యం చేసి గేటు తోసుకుని లోపలికి వచ్చాడు... బాబుగారు వాడ్ని ఎగా దిగా చూశాడు. టీవీ బృందం వాళ్ళు లంచ్ అండ్ స్నాక్స్ కోసం పేకప్ చేసి విశ్రాంతిలో వున్నారు.

“మాళవ మహారాజువా... యువరాజువా!”

బాబుగారు మగతగా అడిగాడు. “నా మొహం ముండావాడ్ని సార్... కళారంగంలో... కళామతల్లి ఒడిలో పాతిక సంవత్సరాలు కళాపోషణ చేసిన వాడ్ని... కాలం కర్మం కలిసిరాక కంకర రాళ్ళేరుకుని బతుకీడుస్తున్నాను - ఎందుకైనా మంచిది !” అని ఆ దౌర్భాగ్య కళాకారుడు నాలుగు దిక్కులూ చూసిన వాడాయెను.. బాబుగారిలో ఉత్సాహం పెరిగి కళ్ళూ చెవులూ మిటకరించెను. అపుడు అతను కడు రహస్యముగా మాంచి కాటిసీను పద్యం... అదే హరిశ్చంద్రుడి తొలిసీను “ఇచ్చోటనే...” అది మీరిపుడు నేర్చుకోవడం చాలా అవసరం... ఎందుకంటే మీకు కాటిసీను తప్ప మరేసీనూ లేదు.. నేర్పించేదా... ఫీజేమీ వద్దు....

* * *

“రోజుకు లక్ష ఉద్యోగాలు... ప్రతి మనిషికీ ఒక బంగళా... ఊరికొకటి చొప్పున నాగార్జునసాగర్ ప్రాజెక్టు... మహిళలకు విదేశీయానం..

“అదేసార్.... అట్లా రేపు మన పచ్చ పార్టీ వాళ్ళు ఈ విధంగా అన్ని విషయాల్లో బాగా తర్ఫీదు పొందితేగానీ మనం స్వర్ణాంధ్రను సాధించి... మరిన్ని వేల లక్షల కోట్లు అప్పులను పుట్టించుకోవడానికి అధికారంలోకి రాగలం... ఇది మొదటి విడత ట్రయినింగు...!” ✦



రక్తనాళాలలో ప్రవహించే రక్తం రక్తనాళాల గోడలపై కలిగించే వత్తిడిని 'రక్తపోటు' అంటారు. గుండె నిమిషానికి సుమారు 72 సార్లు కొట్టుకొంటుంది. అంటే రోజుకు లక్ష కంటే ఎక్కువసార్లే కొట్టుకుంటుంది. ఒక్కొక్క స్పందనకు ఒక అర కప్పు రక్తం గుండె నుంచి పన్నెండువేల రక్తనాళాల్లోకి ప్రవహించడానికి మూలకారణమైన 'ఒత్తిడి'ని రక్తపోటు అంటారు. ఇది ఉండవలసిన దాని కంటే ఎక్కువ వుంటే 'హైపర్ టెన్షన్' (అధిక రక్తపోటు) అంటారు. సాధారణంగా రక్తపోటు 120/80 వుండాలి. ఇందులో పై అంకె 'సిస్టోలిక్ ప్రెషర్'ను, క్రింది అంకె 'డయాస్టాలిక్ ప్రెషర్'ను సూచిస్తుంది.

డాక్టర్ పి.దక్షిణామూర్తి

కన్పించని ప్రమాదం 'రక్తపోటు'

రక్తపోటు ఒకే స్థాయిలో వుండకుండా నిమిష నిమిషానికి, గంటగంటకూ మారుతూ వుంటుంది. శారీరక శ్రమ చేస్తున్నప్పుడు, ఉద్రేకంగా వున్నప్పుడు, భయాందోళనలతో వున్నప్పుడు, నొప్పితో బాధపడుతున్నప్పుడు కొద్దిగా పెరగవచ్చు. ప్రశాంతంగా నిద్రపోయి లేవగానే రక్తపోటు తక్కువగా వుండవచ్చు. ఇవన్నీ సహజమైన మార్పులే. 140/90 దాటితే రక్తపోటు ఎక్కువగా వుందని చెప్పవచ్చు. వృద్ధులలో 160/90 దాకా వుండవచ్చు. రక్తపోటును 'స్ఫిగ్మో మేనోమీటర్' అనే సాధనంతో డాక్టర్ కొలుస్తారు.

15 శాతం మందికి రక్తపోటు

ఇతర దేశాలలో వలెనే, మన దేశంలో కూడా రక్తపోటు వ్యాధి విస్తారంగా వుంది. ప్రతి వందమందిలో 10 నుంచి 15 మందికి ఈ వ్యాధి వుందని అంచనా. మన దేశంలో సుమారు ఆరు కోట్ల మందికి పైగా ప్రజలు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. వీరిలో కనీసం సగం మందికి రక్తపోటు ఎక్కువగా వుందని వారికి తెలియనే తెలియదు. ఉందని తెలిసిన వారిలో కూడా ఎక్కువ మంది దానిని అదుపులో పెట్టుకోవడానికి మందులు సరిగా వాడడం లేదని అనేక సర్వేలలో తెలియవచ్చింది. వ్యాధి ప్రాథమిక దశలో ఏ లక్షణాలూ వుండకపోవచ్చు.

55 సంవత్సరాలు గల ఒక బ్యాంక్ ఉద్యోగి తన రోజువారీ పని చూసుకొంటుండగా, హఠాత్తుగా తలనొప్పి వచ్చి కిందపడిపోయాడు. డాక్టర్ వద్దకు తీసుకువచ్చారు. కుడి కాలుకు, కుడి చేతికి పక్షవాతం వచ్చింది. అతని రక్తపోటు 190/130 వుంది. నాలుగు రోజులు మగతగా వున్న తర్వాత నిదానంగా కాలు, చెయ్యి కొంతవరకు బలం పుంచుకొని రెండు సంవత్సరాలైనా తిరిగి ఉద్యోగంలో ప్రవేశించలేని స్థితిలో ఇంటి వద్దే వుంటున్నాడు. పక్షవాతం రాకముందు రక్తపోటు వున్నదని అతనికి తెలియదు. ఎప్పుడూ డాక్టర్‌కు చూపించుకోలేదు.

ఇంకొక ఆఫీసరుకు రక్తపోటు వుందని తెలుసు గాని, దానిని అదుపులో వుంచుకోవడానికి మందులు, ఆహార నియమాలు పాటించడంలేదు. ఒక రోజు ఛాతీలో నొప్పి వచ్చి డాక్టరు వద్దకు తీసుకువెళితే ఇ.సి.జి. తీసి 'గుండెపోటు' అన్నారు. ఈ విధంగా 'సైలెంట్'గా పెరుగుతూ మనిషి ఆరోగ్యాన్ని దెబ్బతీసే రక్తపోటు వ్యాధి అప్పుడప్పుడు డాక్టర్‌తో చెకప్ చేయించుకొంటేనే బయటపడుతుంది.



దుష్ఫలితాలు అనేకం

రక్తపోటు ఎక్కువగా వున్న కొంతమందిలో తలనొప్పి, తూలుడు, తలతిప్పుడు, దడ, ఆయాసం, అలసట, చికాకు మొదలైన

లక్షణాలు వుండవచ్చు. ఈ లక్షణాలన్నీ ఇతర వ్యాధులలో కూడా ఉండవచ్చు. రక్తపోటు మరీ ఎక్కువగా వున్నప్పుడు ముక్కు వెంట రక్తం కారడం, చూపు తగ్గడం, పక్షవాతం, మూత్రపిండాలు దెబ్బతినడం, గుండెపోటు, గుండె పెరగడం వలన కాళ్ళ వాపు, ఎగశ్వాస, కాళ్ళలో రక్తప్రసారం తగ్గడం మొదలైన బాధలు రావచ్చు. ప్రాథమిక దశలో కనిపెట్టి తగిన చికిత్స, ఆహార నియమాలు పాటిస్తే పై దుష్ఫలితాలు రాకుండా కాపాడుకోవచ్చు.

'పైలో నెఫ్రయిటిస్' మొదలైన మూత్రపిండాల జబ్బుల వల్ల వినాళ గ్రంథుల జబ్బుల వల్ల, రక్తనాళాల వ్యాధుల వల్ల, స్త్రీలలో 'టాక్సీమియా' (గుర్రపువాతం) వంటి జబ్బు వల్ల రక్తపోటు రావచ్చు. పిల్లలలో, చిన్న వయసు వారిలో రక్తపోటు వుంటే ఇలాంటి వ్యాధులను అనుమానించి, అవసరమైన పరీక్షలు చేసి వ్యాధి నిర్ణయిస్తారు. కొన్ని సందర్భాలలో శస్త్రచికిత్స వల్ల రక్తపోటు పూర్తిగా నయం అవుతుంది.

రక్తపోటు ఎక్కువగా వున్న వందమందిలో 90 మందికి ఏ కారణం లేకుండానే ఈ వ్యాధి వస్తుంది. దీనిని 'ఎసెన్షియల్ హైపర్ టెన్షన్' అంటారు. ఇది వంశపారంపర్యంగా వచ్చే వ్యాధుల్లో ఒకటి. తల్లిదండ్రులలో ఒకరికి రక్తపోటు వుంటే, వారి సంతానంలో అది రావడానికి 25 శాతం అవకాశం వుంది. తల్లిదండ్రులిద్దరికీ వుంటే, వారి పిల్లలకు ఈ వ్యాధి వచ్చే అవకాశం మరింత ఎక్కువ.

జపాన్‌లో ఎక్కువ

ఆఫ్రికా నీగ్రోలలోను, చైనా, ఫిలిప్పీన్స్, పోర్టోరికో దేశాల ప్రజలలోను, ఎస్కిమోలలోను ఈ వ్యాధి తక్కువ. జపాన్ దేశస్తులలో నూటికి 40 మందికి రక్తపోటు వ్యాధి వున్నది. ఇతర దేశస్తులు రోజుకు సగటున 10 గ్రాముల ఉప్పును తింటుంటే, జపాన్ దేశస్తులు రోజుకు సగటున 30 గ్రాముల ఉప్పును ఉపయోగిస్తారట. ఉప్పు ఎక్కువగా వాడడం రక్తపోటు రావడానికి ముఖ్య కారణాలలో ఒకటి.

అలాగే బరువు ఎక్కువగా వుండడం, పొగతాగడం, మద్యపానం, వ్యాయామం లేకపోవడం, ఆధునిక జీవనంలోని ఆందోళనలు, ఆదుర్దాలు, తగిన విశ్రాంతి లేని యాంత్రిక జీవనం - ఇవన్నీ రక్తపోటుకు దోహదం చేస్తాయి. గర్భనిరోధక మాత్రలు వాడే స్త్రీలలో కొద్దిమందికి రక్తపోటు పెరుగుతుంది. వాటిని ఆపగానే రక్తపోటు మామూలు స్థాయికి వస్తుంది.

ఉప్పు వాడకం తగ్గాలి

రక్తపోటు పరీక్ష చేయించుకొనే వ్యక్తి భౌతికంగా, మానసికంగా పూర్తి విశ్రాంతిగా వున్న స్థితిలో డాక్టర్‌తో చూపించుకోవాలి. ఒకటి రెండు రోజుల వ్యవధిలో కనీసం రెండుసార్లు డాక్టరు పరీక్షించి, రక్తపోటు ఎక్కువ వున్నదీ లేనిదీ నిర్ధారణ చేస్తాడు. రక్తపోటు ఎక్కువగా వున్న వారు ఉప్పు (సోడియం క్లోరైడ్)ను తగ్గించాలి. సాధారణంగా మనం రోజుకు 5 నుంచి 15 గ్రాముల ఉప్పును ఆహారంలో తీసుకొంటూ వుంటాము. ఈ జబ్బు కొద్దిపాటి ఎక్కువగా వున్న వారు రోజుకు 5 గ్రాముల ఉప్పును కూరలలో వాడవచ్చు. భోజనం



చేసేటప్పుడు ఉప్పును వేసుకోరాదు. పచ్చళ్ళు, ఊరగాయలు, పొటాటో చిప్స్, ఉప్పు వేసిన తినుబండారాలు, అప్పడాలు, ఉప్పు వేసిన మాంసం, చేపలు మొదలైనవి మానివేయాలి. పండ్లు, పండ్ల రసాలు, ఆకు కూరలు బాగా వాడవచ్చు. రక్తపోటు తీవ్రంగా వున్న వారు (ఉదాహరణకు 200/130) కూరలలో కూడా ఉప్పును పూర్తిగా మానివేయాలి. వీరు రోజుకు అర గ్రాము నుంచి ఒక గ్రాము కంటే ఎక్కువ ఉప్పు వాడకూడదు. పూర్తిగా ఉప్పు లేని కూరలకు కొంత రుచి కలిగించడానికి నిమ్మరసం, జీలకర్ర, ధనియాలు, మిరియాలు వంటివి వాడవచ్చు. రక్తపోటు తగ్గిన తరువాత, డాక్టర్ సలహాపై ఉప్పు వాడడం కొద్దిగా పెంచవచ్చు. ఉప్పుకు బదులు సైంధవ లవణం వంటి ప్రత్యామ్నాయాలు కూడా మంచివి కావు.

బరువు తగ్గించుకోవాలి

బరువు వుండవలసిన దానికంటే ఎక్కువ వుంటే, ఆహార నియమాల ద్వారా బరువు తగ్గాలి. రక్తపోటు రోగులు వేగంగా నడవడం, ఈదడం మొదలైన వాటిని పరిమితంగా చేస్తే, మంచి ఉపయోగం. వెయిట్ లిఫ్టింగ్ మొదలైన కసరత్తులు మంచివి కావు. రక్తపోటు వున్న వారు పొగతాగితే, రక్తపోటు, గుండెదడ పెరగడమే కాక గుండెపోటు వచ్చే అవకాశాలు కూడా ఎక్కువ అవుతాయి. మద్యపానం వల్ల కేలరీలు పెరిగి స్థూలకాయం రావడమే కాక, రక్తపోటు కూడా పెరిగే అవకాశం వుంది. రక్తపోటు వున్న వారు పని ఒత్తిడిని, దైనందిన జీవితంలో ఎదురయ్యే ఉద్రిక్తతలను, ఆందోళనలను, ఆదుర్దాలను తగ్గించుకోవాలి. వీటిని తగ్గించుకోవడానికి యోగాసనాలు, ధ్యానం మొదలైనవి ఉపయోగిస్తాయి.

ఆహార నియమాలు, యోగాసనాల వంటి ఔషధేతర పద్ధతులను పాటిస్తూ, రక్తపోటు ఇంకా ఎక్కువగా వుంటే డాక్టరు మందులను రాసి ఇస్తారు. ఆధునిక వైద్యశాస్త్రంలో అధిక రక్తపోటును తగ్గించే మంచి ఔషధాలు ఎన్నో వున్నాయి. డాక్టర్ సలహా ప్రకారం మందులను క్రమం తప్పకుండా వాడాలి. చాలా సందర్భాలలో రక్తపోటుకు జీవితాంతం మందులు వాడవలసి వుంటుంది. ఉదాహరణకు ఒక వ్యక్తికి 170/120 రక్తపోటు వున్నదనుకోండి మందులు వాడినప్పుడు 140/90కి తగ్గుతుంది. మందులు ఆపగానే తిరిగి పెరుగుతుంది. అలాగే మందులను తక్కువ మోతాదులో వాడినా ఫలితం వుండదు. ఔషధాల వల్ల ఏమైనా దుష్ఫలితాలు కనపడినప్పుడు డాక్టర్‌కు తెలిపితే మందులు మారుస్తారు. ✦

ముందు జాగ్రత్త మంచిది

ఎటువంటి లక్షణాలు, బాధలు కనపడని ప్రాథమిక దశలోనే రక్తపోటును కనుగొంటే, ఔషధాలు వాడడం ద్వారా పక్షవాతం, గుండెపోటు, మూత్రపిండాల వైఫల్యం (కిడ్నీ ఫెయిల్యూర్), దృష్టిమాంద్యం మొదలైన కాంప్లికేషన్లు రాకుండా కాపాడుకోవచ్చు. 'జనరల్ చెకప్'లోనో, 'ఇన్స్యూరెన్స్' పరీక్షలోనో రక్తపోటు వున్నదని బయటపడవచ్చు. డాక్టర్ మందులు వాడమని చెప్పినా, ఎటువంటి బాధలు లేవుకదా అని కొందరు నిర్లక్ష్యం చేస్తారు. కొంతమందికి చిన్నవయసులోనే రక్తపోటు 200/140 దాటి వుండి, వేగంగా కాంప్లికేషన్లకు దారితీస్తుంది. దీనిని 'మెలిగ్నెంట్ హైపర్ టెన్షన్' అంటారు. దీనికి అత్యవసరంగా చికిత్స చేయించాలి.

కొంతమంది తమకు 'లో-బి.పి.' వున్నదని డాక్టర్‌కు చెబుతూ వుంటారు. 110/70 వుంటే అది మామూలే. ఒక రకంగా వృద్ధాప్యంలో కూడా రక్తపోటు పెరగకపోవడం అదృష్టమే. రక్తపోటు 100/70 కంటే తక్కువ వుంటే కొంత తక్కువగా వున్నదని చెప్పవచ్చు. కొంతమందిలో తల తిరగడం, నీరసం వంటి లక్షణాలు వుండవచ్చు. డాక్టర్‌ను సంప్రదించి ఆయన సలహాను పాటించాలి.

విద్యారంగ సమాచార భాండాగారాలు

మనిషి ఏదైనా సాధించాలంటే కృషి, పట్టుదల అవసరం. వీటితోపాటు మంచి మార్గదర్శకులు కూడా ఎంతో అవసరం. ఇక్కడ మార్గదర్శకులు అంటే కేవలం గురువే కానక్కర్లేదు. ఒక వ్యక్తి ఉన్నత స్థితికి చేరుకోవడానికి దోహదపడే ప్రతి వస్తువునూ మార్గదర్శకంగానే భావించాలి. అలాంటి వాటిలో పుస్తకం ఒకటి. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలనుకుని పట్టుదలతో ఉన్న విద్యార్థులకు 'పట్టు'నిచ్చే పుస్తకాలు ఉద్యోగసోపానం వారు ప్రచురిస్తున్న పుస్తకాలు. ప్రతి సంవత్సరం పోటీ పరీక్షలకు ఉపయోగపడే అనేక పుస్తకాలను అందిస్తున్న వీరు ఈ సంవత్సరం కూడా 2004 ఇయర్ బుక్స్‌ను మార్కెట్‌లోకి విడుదల చేశారు. ప్రతి సంవత్సరం న్యూ విజన్ పబ్లిషింగ్ వారు ప్రచురిస్తున్న పుస్తకాలకు భిన్నంగా ఈ సంవత్సరం 'ఆంధ్రప్రదేశ్ ఇయర్ బుక్ 2004' ను అందించారు. గత సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన వివిధ సంఘటనల సమాహారమే ఈ పుస్తకం. సున్నితమైన పదజాలంతో, అందరికీ సులువుగా అర్థమయ్యే విధంగా ప్రచురించడంతో పుస్తక ప్రచురణ పట్ల పబ్లిషింగ్ వారు తీసుకున్న శ్రద్ధ చెప్పకనే చెబుతుంది. ఆంధ్రప్రదేశ్ ఇయర్‌బుక్ 2004 పుస్తకంలో ప్రచురితమైన కవర్‌స్టోరీ 'ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ పాలన' బాగుంది. ఇప్పటి వరకూ ఎలక్ట్రానిక్ రంగంలో ఆంధ్రప్రదేశ్ సాధించిన ప్రగతిని పూర్తి సమాచారంతో వర్ణించారు. ఇటువంటి టాపిక్‌లు ప్రస్తుతం గ్రూప్స్, సివిల్ సర్వీస్ వంటి పోటీపరీక్షల్లో ఎక్కువగా అడుగుతున్నందున ఈ పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులకు ఎంతగానో దోహదపడతుంది. కానీ ఈ తరహా పరీక్షల్లో అభివృద్ధితోపాటు నష్టాలు కూడా రాయాల్సి ఉంటుంది. కానీ రచయిత ఎక్కడా కూడా నష్టాలను వివరించలేదు. దాంతో వ్యాసం ప్రభుత్వ పక్షంగా సాగినట్టయింది. అలాగే పుస్తకంలో ప్రచురించిన సుమారు 20 వ్యాసాలు ఆయా రంగాలలో నిపుణులైన, ప్రస్తుతం పని చేస్తున్న వారు కావడంతో పూర్తి సమాచారాన్ని అందించారు. దాంతో అప్పగించిన పనికి పూర్తిగా న్యాయంచేసిన వారయ్యారు. ఇటువంటి ఆలోచన రావడం ప్రచురణ దారుల అభిరుచికి నిదర్శనం. వీటిలో అశోక్‌కుమార్ రాసిన ఎ.పి. క్రీడారంగం, ఆర్థిక నంస్కరణలు (వి. హనుమంతరావు), ఆంధ్రుల ప్రాచీన చరిత్ర (ముప్పళ్ల హనుమంతరావు), తెలుగువారి సంస్కృతి (రాధాకృష్ణశర్మ) వ్యాసాలు చాలా విపులంగా ఉన్నాయి. వీటికి తోడు అక్కడక్కడా అందించిన మరో 52 సంక్షిప్త వ్యాసాలు కూడా చదవరులను ఆకట్టుకునేలా ఉన్నాయి. అలాగే 'వర్తమాన ఆంధ్రప్రదేశ్ 2003' అనే విభాగంలో మొత్తం 52 మినీ వ్యాసాలు, ఆర్టికల్స్ ప్రచురించారు. వీటిలో రాజకీయ పరిణామాలు, ఆఫ్రో ఆసియన్ క్రీడలు, నకిలీ స్టాంపుల కుంభకోణం, వార్తల్లో వ్యక్తులు, వార్తల్లో ప్రదేశాలు, నియామకాలు, గ్రంథాలు-రచయితలు వంటి శీర్షికలు విద్యార్థులకు పూర్తి ఉపయోగంగా ఉన్నాయి. ముఖ్యంగా డి.ఎస్.సి. పరీక్షలో ప్రతి సంవత్సరం అడుగుతున్న ప్రశ్నలు ఎక్కువగా ఈ అంశాలనుంచే ఇస్తుండటం గమనించదగ్గ విషయం. ప్రస్తుత పరిస్థితుల్లో సివిల్స్ అభ్యర్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉండే 'ఆంధ్రప్రదేశ్‌లో కరువు రక్కసి' అనే వ్యాసం చాలా బాగుంది. రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా ఉన్న కరువు పరిస్థితులు, సహాయక చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైన విధానం, ఖర్చు చేసినట్టు ప్రకటించిన కరువు నిధుల వివరాలను పూర్తి సమాచారంతో వివరంగా వర్ణించారు. అభివృద్ధికి తమ పార్టే కారణమని చెప్పుకుంటున్న అధికారపార్టీ అసలు రంగును ఎండగట్టినట్టుగా వర్ణించడం మెచ్చుకోదగ్గ విషయం. అదే విధంగా ఎ.పి. జాగ్రఫీ, సంస్కృతి, అంకెల్లో ఆంధ్రప్రదేశ్ వంటి అంశాలను ఒకే చోట కూర్చి అందించడంతో విద్యార్థులు ఈ అంశాల కోసం వివిధ పుస్తకాలు చదవకుండా సులభతరమైనది. టోటల్‌గా చెప్పాలంటే ఇప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్ సమాచారానికి సంబంధించి అనేక పుస్తకాలు వచ్చినప్పటికీ న్యూ విజన్ వారు ప్రచురించిన 'ఆంధ్రప్రదేశ్ ఇయర్‌బుక్ 2004' వంటి పూర్తి సమాచారంతో కూడిన, విద్యార్థులకు అన్ని పోటీ పరీక్షలకు అనుగుణంగా ఉన్న పుస్తకం రాలేదనే చెప్పవచ్చు. దీనితోపాటు వీరు 'ఉద్యోగ సోపానం ఇయర్‌బుక్ 2004' పుస్తకాన్ని కూడా ప్రచురించారు. ఆంధ్రప్రదేశ్ ఇయర్‌బుక్ 2004లో కేవలం ఆంధ్రప్రదేశ్ సమాచారాన్ని మాత్రమే అందించగా, 'ఉద్యోగ సోపానం ఇయర్‌బుక్ 2004' పుస్తకం జాతీయ, అంతర్జాతీయ విషయాలతో ముస్తాబయింది. ఈ పుస్తకంలో ప్రచురితమైన కవర్‌స్టోరీ 'ఆర్థిక, రక్షణ, వైజ్ఞానిక, క్రీడారంగాల్లో భారత్ విజయాలు' పుస్తకానికి తగ్గ కవర్ స్టోరీ అనిపించుకుంది. ఇది కూడా జనరల్ నాలెడ్జిని పెంచుకోవడానికే కాకుండా అన్ని పోటీపరీక్షలకు దోహదపడుతుంది. పర్సనల్ డవలప్‌మెంట్‌ను పెంపొందించుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇంటర్వ్యూలో జంకు లేకుండా ఎలా సమాధానాలు ఇవ్వాలి, జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి అనుసరించాల్సిన పద్ధతులను 'విజయానికి ఏడుమెట్లు' అనే టైటిల్‌తో చక్కగా వివరించారు. ముఖ్యమైన విషయాలను స్కీన్‌లలో డెకరేట్ చేయడం, పేజీలో తక్కువ మేటర్‌ను అందంగా పేజీ మేకప్ చేయడంతో పుస్తకానికి కొత్త అందాన్ని తెచ్చిపెట్టాయి. కవర్ పేజీలో ఎంచుకున్న ఫొటోలు, కలర్ కూడా చూపరులను ఆకట్టుకునేలా ఉన్నాయి. ఇయర్‌బుక్ 2004 పుస్తకం కొన్నవారికి 'కరెంట్ అఫైర్స్, అప్‌డేట్' పుస్తకాన్ని ఫ్రీగా అందిస్తున్నారు. పైన పేర్కొన్న రెండు పుస్తకాలలోని ముఖ్యమైన విషయాలను సంక్షిప్తంగా కూర్చి రూపొందించిన పుస్తకం ఇది.

- శ్రీధర్‌బాబు బంగారం



ఉద్యోగ సోపానం ఇయర్‌బుక్ 2004

పేజీలు: 760; వెల: రూ. 99/-



ఆంధ్రప్రదేశ్ ఇయర్ బుక్ 2004

పేజీలు: 960; వెల: రూ. 75/-

ప్రచురణ: న్యూ విజన్ పబ్లిషింగ్; **ప్రతులకు :** అన్ని పుస్తకాల షాపులలో

పుస్తకారం



పిల్లలు - పిడుగులు

స్కూలు టీచర్ల అనుభవాలు

వెల : రు. 20/-లు; ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు



తరగతిలో తమాషాలు

వెల : రు. 15/-లు; ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు

విజ్ఞాన శిఖరాలు

32 మంది మహాశాస్త్రజ్ఞుల పరిచయ వేదిక

వెల : రు. 15/-లు; సంకలనం, కథనం, బొమ్మలు : డా॥ కాకర్లమూడి విజయ్; ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు

ప్రాచీన ఆలయాలు పచ్చని అడవుల కడప




తాళ్ళపాక

శేషు

తిరుపతి వెంకటేశ్వర స్వామిని తన భక్తి గీతాలతో ఓలలాడించిన తాళ్ళపాక అన్నమయ్య, కాలజ్ఞానాన్ని బోధించిన పోతులూరి వీరబ్రహ్మం వంటి మహనీయుల జన్మస్థలం కడప జిల్లా. అలాగే ప్రాచీన ఆలయాలు, పచ్చని అడవులు, పెన్నా నది గలగలలతో రమణీయ ప్రకృతి సౌందర్యాలను తనలో ఇముడ్చుకోవడమే గాకుండా హిందూ, బౌద్ధ, జైన, ఇస్లాం, క్రైస్తవ మతాలను సమానంగా ఆదరించింది ఈ జిల్లా.

బ్రహ్మంగారి మఠం

కడప పట్టణానికి 60 కిలోమీటర్ల దూరంలో పోరుమామిళ్ళ దారిలో ఈ మఠం ఉంది. కాలజ్ఞానాన్ని రచించి నాలుగు వందల సంవత్సరాలుగా తెలుగు ప్రజల నాలకలపై నర్తిస్తున్న పోతులూరి వీరబ్రహ్మం పుట్టినది ఇక్కడి కందిమల్లయ్య పల్లి గ్రామంలోనే. 1693లో వీరబ్రహ్మం తన స్వగ్రామంలోనే జీవ సమాధి పొందారు. ఆ తర్వాతే కందిమల్లయ్యపల్లిలో బ్రహ్మంగారి మఠాన్ని నిర్మించారు. మఠం గోడలనిండా ఆయన రచించిన కాలజ్ఞానంలోని పద్యాలను చెక్కారు. ప్రస్తుతం ఇది కడప జిల్లాలో ఒక ప్రముఖ పర్యాటక ప్రాంతంగా ఉంది.

తాళ్ళపాక

కడపకు 75 కిలోమీటర్ల దూరంలో మద్రాసు రహదారిలో ఈ గ్రామం ఉంది. 15వ శతాబ్దంలో శ్రీవెంకటేశ్వరుని కీర్తిస్తూ 32 వేల కీర్తనలు రచించిన అన్నమయ్య జన్మించింది ఈ గ్రామంలోనే. ఇక్కడ సిద్ధేశ్వర స్వామి ఆలయం, సుదర్శన చక్ర దేవాలయం, చెన్నకేశవస్వామి ఆలయం ఉన్నాయి. అన్నమయ్య సంస్మరణార్థం ఒక ధ్యాన మండపాన్ని నిర్మించారు. సంగీత సామ్రాజ్యానికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా అన్నమయ్య జయంతి, వర్ధంతిల సందర్భంగా మార్చి ఏప్రిల్ మాసాల్లో ఏటా ఇక్కడ పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తారు.

కడప పట్టణంలో...

కడప పట్టణంలో వెంటేశ్వరస్వామి దేవాలయం, సెయింట్ మేరీ కేథడ్రిల్, మజీద్-ఇ-అజం, మహావీర్ పురాతత్వ మ్యూజియం వంటి ఎన్నో దర్శనీయ స్థలాలు ఉన్నాయి. ఈ జిల్లాలో పెన్నా నదీ తీరాన అనేక దేవాలయాలు, ప్రసిద్ధి చెందిన కోటలు ఉన్నాయి. కడప పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలోని పుష్పగిరి వద్ద పెన్నా తీరాన వెలసిన చెన్నకేశవస్వామి ఆలయం చాలా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయాన్ని క్రీస్తుశకం 1298లో నిర్మించారని లభించిన ఆధారాలు తెలుపుతున్నాయి. సువిశాల ప్రదేశంలో ఎంతో మనోహరంగా ఆలయ సముదాయాన్ని నిర్మించారు. ఆలయ స్తంభాలపై నర్తించే గణపతి, అర్జునుడికి గీతోపదేశం చేస్తున్న కృష్ణుడి చిత్రాలు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. ఎంతో ప్రసిద్ధి చెందిన శంకరాచార్య పీఠం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం మీద పుష్పగిరిలో మాత్రమే ఉంది.

అత్తిరాల

కడపకు 55 కిలోమీటర్ల దూరంలో, రాజంపేటకు 10కిలోమీటర్ల దూరంలో గల అత్తిరాల ఒకనాడు వైదిక సంస్కృతికి పేరుగాంచింది. ఇప్పటికీకూడా రమణీయ ప్రకృతి సౌందర్యం అత్తిరాల స్వంతం. ఇక్కడి పరుశురామ ఆలయం అరుదైనది. చెయ్యేరు నదీ తీరాన గల ఈ ఆలయ సముదాయంలో ఇంకా అనేక దేవతామూర్తుల ఆలయాలున్నాయి. వెయ్యేళ్ళకు పూర్వం బౌద్ధ గురువులు నిర్మించిన 72 స్తంభాల మండపం చెక్కు చెదరకుండా ఉంది.


బ్రహ్మంగారి మఠం

సంగమేశ్వర ఆలయం

కడపకు 50 కిలోమీటర్ల దూరంలో గల కమలాపురంలోని సంగమేశ్వర ఆలయం జిల్లాలోకెల్లా ప్రసిద్ధి చెందింది. వాహిని, పాపాగ్ని, పావని నదీ ప్రవాహాల నడుమ స్థలంలో ఈ ఆలయం నిర్మితమైంది. స్థానిక పాలకులు, జమీందారులు 14, 15వ శతాబ్దాల్లో దీన్ని నిర్మించారని శాసనాలు తెలుపుతున్నాయి. ఆలయం చుటూ కొండలు, అడవులు, లోయలతో ఎంతో మనోహరంగా ఉంటుంది. ఈ ఆలయం ముందునుండి వాహినీ నది తూర్పు దిశగా ప్రవహిస్తుండగా, వెనుక నుండి పాపాగ్ని, పావని నదులు పశ్చిమ దిశగా ప్రవహిస్తున్న దృశ్యాలు ఎంతో అద్భుతంగా కనిపిస్తాయి.

లంకమల్లేశ్వరం

కడపకు 50 కిలోమీటర్ల దూరంలోని లంకమల్లేశ్వరం వద్ద 464 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వన్యమృగసంరక్షణకేంద్రం ఉంది. ఎంతో అరుదైన జాతికి చెందిన పక్షులు ఇక్కడ సంరక్షించబడుతున్నాయి. వాటిలో జెర్డాన్ జాతికి చెందిన పక్షి కూడా ఉంది. పచ్చటి అడవులు, లోయలు, పర్వతాలతో ఈ వన్యమృగ సంరక్షణ కేంద్రం పర్యాటకులకు ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. చిరుతపులి మొదలు ఎన్నో క్రూరమృగాలు, పక్షులు ఇక్కడ కనిపిస్తాయి. ఇంకా ఈ జిల్లాలో సిద్ధవటం కోట, గండికోట వంటి దుర్గాలు, ఎన్నో ఆలయాలు దర్శనీయమైనవి ఉన్నాయి. ✦



కళాసాహితి

భారతీయ సాంస్కృతిక శిరోమణి రుక్మిణి

హెచ్. రమేష్ బాబు

ఒకనాడు ఆలయ నృత్యాంగనలకే పరిమితమై కాలక్రమంలో అంతరించిన దేవదాసీ నాట్యకళను వెలికి తెచ్చి దానికి కొత్త వెలుగునిచ్చి అందరికీ అందుబాటులోకి తెచ్చిన కళాకారిణి 'రుక్మిణి దేవి అరండేల్'. నాట్యకళ పట్ల ఆమె తపన ఒక మహా కళా విద్యాలయానికి బీజావాపన అయింది. అదే నేడు చెన్నైలో 'కళాక్షేత్ర'గా ప్రఖ్యాతమైంది.

రుక్మిణీదేవి అరండేల్ అంటే కళారంగంలోనే పేరొందారనుకోవడం పొరపాటవుతుంది. ఒక దశలో అంటే 1977లో మొరార్జీ దేశాయ్ ప్రధానిగా వున్నప్పుడు రాష్ట్రపతి పదవికి పేరు ప్రతిపాదించేందుకు ఆమె అనుమతి కోరారు. కానీ తనకు రాజకీయ జీవితం సరిపడదని వినమ్రంగానే కాదన్నారు. అలా తొలి భారత మహిళా రాష్ట్రపతిగా చరిత్రకెక్కే అవకాశాన్ని కాదన్నారంటే ఆమె సామాజిక, కళారంగాలకు ఎంతగా అంకితమయ్యారో అర్థమవుతుంది.

ఇది రుక్మిణీదేవి అరండేల్ శతజయంతి సంవత్సరం. నాటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని మధురైలో సనాతన సంప్రదాయ కుటుంబంలో 1904 ఫిబ్రవరి 29న జన్మించారు రుక్మిణి. 16వ ఏట పాశ్చాత్యుడైన అరండేల్‌ను వివాహమాడిన ఆమె ఆయనతో కలిసి దివ్యజ్ఞాన సమాజం కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. విదేశాల్లో పర్యటించి మతపరమైన, ఆధ్యాత్మికమైన కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. 1923లో "ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ యంగ్ థియోసోఫిస్ట్" సంస్థకు అధ్యక్షురాలయ్యారు. 1925లో అదే సంస్థ వరల్డ్ ఫెడరేషన్‌కు ప్రెసిడెంట్ అయ్యారు. విదేశాల్లో ఉన్న సమయంలో అన్నాపావ్లోనాతో రుక్మిణికి పరిచయం కలగడం ఒక మలుపు. ఆమె పావ్లోనా వద్ద బాల్ నృత్యాన్ని నేర్చుకున్నారు. భర్త వద్ద సంగీతం నేర్చుకుని వైద్యనాథ్ అయ్యర్ దగ్గర వీణ నేర్చుకున్నారు. అయితే నాట్యంపై ఎక్కువ శ్రద్ధ గల రుక్మిణి నాటి మద్రాసు శాసనసభ్యురాలు డాక్టర్ ముత్తులక్ష్మిరెడ్డి సమక్షంలో ప్రదర్శన ఇచ్చి ప్రశంసలు పొందారు. ఇంతలో అనిబిసెంట్ ఆదేశాల మేరకు భారతీయ సంప్రదాయాలు, కళలు, సంస్కృతిలోని విశిష్టతను

నాగళ్ళు పాతిన నేలలో...

సూర్యదీపం ఒలికి
కరువు మంటల్లో బతుకు పత్రం
కాలిపోతోంది
మడిని తొలిచే వానపాము
మట్టి పెళ్ళల్లో మాడిపోతోంది
కరువు పీల్చిన నేలలో....
నాగేటి చాలు వెనుక
నడిచే మట్టి పాదాల్లేవు
ఉడిసే మొనలకు ఊపిరి పోసే
నోమినోమన్నాల... పాటల
ప్రాణవాయువుల్లేవు
గౌరీ పున్నమి నందెన్న ముంగిట
గౌరీ దుబ్బుల్లేవు
పోల్లామాస కలగొప్పుల నాడు
పొలం గట్ల మీదుగా పరుగెత్తే కోబలి కోబలి
కేకల్లేవు
దేశ తల్లి వారాల పండక్కి
మోసే కాశీ కావుళ్ళు లేవు.
ఉరుము లేదు... ఉడుపు లేదు
మెతుకు లేదు... బతుకు లేదు
ఏటికేతాం పుట్టిన ఏడాది బతుకు
కన్నీటి మేఘమై కదలిపోతోంది

భూగోవు పొదుగెండి
పగుళ్ళు దేరుతోంది
మట్టి మనిషి కనుగుడ్డుపై
ఆర్ద్రతలా ఆవరించిన కన్నీటి చెమ్మ
ఊళ్ళన్నీ ఉసూరుమంటూ
వలస బళ్ళెక్కి పోతున్నాయి
మడి చెక్క కార్పొరేట్ కొక్కాలకు
వేలాడుతోంది
అప్పుల గూడలు
చెమట చెరువుల్ని తోడుకుంటున్నాయి
ఆంక్షల వలలో
బతుకులు పిత్తపరిగలై తేలిపోతున్నాయి
పంట పొలాల్లో మాయమైన పచ్చదనం
పెట్టుబడిదారీ జేబులో పచ్చనోటై
చిగురిస్తోంది
సామ్రాజ్యవాదమంటే
స్వేద సంద్రాలను కొల్లగొట్టడమే కదా!
భూమి
నాగళ్ళు పాతిన సమిధిలా
మారిపోయిందిపుడు

- చిరికి స్వామినాయుడు

వెలికి తీసే కార్యక్రమాన్ని చేపట్టడం ఒక మహత్తర మలుపు అయ్యింది.

రుక్మిణి భారతదేశం రాగానే కాలగర్భంలో కలిసిపోయిన దేవదాసి నాట్యశైలిని పునరుద్ధరించే కార్యాన్ని స్వీకరించారు. ఇంతకుపూర్వమే 1890లో వేశ్యావ్యతిరేక, సంఘసంస్కరణోద్యమం ఈ నృత్యాన్ని నిషేధించింది. 1911లో బ్రిటిష్ ప్రభుత్వం అధికారికంగా నిషేధపుటుత్తర్వులు జారీ చేసింది. ఆమె ఈ నాట్యాన్ని అభ్యసించి మద్రాస్‌లోని అడయార్‌లో జరిగిన అంతర్జాతీయ థియోసాఫికల్ సదస్సులో తొలుత ప్రదర్శించి ప్రశంసలందుకుంది. దేవదాసీ నృత్యమంటే ఏమిటో ప్రజలకు ఇపుడు గాని తెలిసింది. దేవదాసీల్లో ఉన్న ఈ అద్భుత నాట్య కౌశలం సామాజిక కట్టుబాట్లకు వ్యతిరేకంగా ఉన్న వారి జీవిత పంథా పరస్పర సంఘర్షణలకు తావిచ్చినందుకు ఆమె వ్యథ చెందేవారు.

1936లో రుక్మిణీ దేవి 'ఇంటర్నేషనల్ అకాడమి ఫర్ ది ఆర్ట్స్'ని స్థాపించారు. 1938లో ఈ సంస్థకే 'కళాక్షేత్ర' అనే పేరు మార్చి అడయార్‌లో ఒకే ఒక విద్యార్థితో సంగీత, నాట్యకళాక్షేత్రాన్ని ప్రారంభించారు. ఇదే ఆ తరువాత సకల కళాక్షేత్రంగా పరిణమించింది. ఈ సంస్థకి తొలి ప్రిన్స్‌పాల్‌గా టైగర్ వరదాచారి పని చేశారు. విద్యారంగంలో ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి వర్సిటీలకు ఉన్నంత పేరు ప్రఖ్యాతులు నేడు ఈ కళాక్షేత్రానికి ఉన్నవి.

రుక్మిణి భరత నాట్యంలో చేసిన ప్రయోగాలు ఎన్నో. దేవీ పురాణాలకు, ఇతిహాసాలకు చెందిన అనేక నృత్య రూపకాలను రూపొందించారు. వాటితో శాకుంతలం, కుమార సంభవం, వాల్మీకి రామాయణం వంటివికొన్ని. దేవదాసీ నృత్యాన్ని వ్యస్థీకరించి దాని అధ్యయన, ప్రదర్శనలకు ఆమె ఎంతైనా ప్రాధాన్యమిచ్చారు. కళాక్షేత్రంలో నాట్యం మాత్రమే గాక సంగీతం, చిత్రకళ, జానపద కళలపై శిక్షణనిస్తారు. కళాక్షేత్రంలో శిక్షణ పొందిన వారంటే ఒక ప్రత్యేక గౌరవం.

రుక్మిణి దేవి అరండెల్ కళారంగంలోనే గాదు. సామాజిక కార్యకర్తగా కూడా తన కర్తవ్యాన్ని నిర్వర్తించారు. భర్త అరండేల్‌తో కలిసి దివ్యజ్ఞాన సమాజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రముఖ విద్యావేత్త 'మాంటిసోరి'ని భారతదేశానికి పిలిపించారు. అహింసావాదిగా జీవకారుణ్యోద్యమంలో ప్రధాన భూమికను పోషించారు. కోతులను పరిశోధనల నిమిత్తం విదేశాలకు ఎగుమతి చేయడాన్ని నిషేధించడం ఈమె ప్రయత్న ఫలితమే. జంతు హింసా నివారణ చట్టం రావడానికి ఈమె కృషి చేశారు. 1962 నుండి 1980 వరకు రుక్మిణి 'భారత జంతు సంక్షేమ బోర్డు'కు అధ్యక్షురాలిగా పని చేశారు.

సాంస్కృతిక, కళారంగాల్లో చేసిన అవిరళమైన సేవలకు గుర్తింపుగా రుక్మిణీదేవికి పలు గౌరవాలు దక్కాయి. 1956లో భారత ప్రభుత్వం 'పద్మభూషణ్' బిరుదును, 1957 సంగీత నాటక అకాడమి అవార్డు, 1958లో లండన్ రాయల్ సొసైటీ వారు విక్టోరియా సిల్వర్ మెడల్‌ను, 1972లో రవీంద్ర భారతి విశ్వవిద్యాలయం 'దేశికోత్తమ' బిరుదును, 1980లో ఇందిరా సంగీత విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేట్, 1982లో ఏసియాటిక్ సొసైటీ వారు 'రవీంద్రనాథ్ ఠాగూరు ప్లేన్'ను మధ్యప్రదేశ్ ప్రభుత్వం 'కాళిదాస్ సమ్మాన్' (1984), 1960లో అమెరికాలోని 'వేస్‌స్టేట్ 'యూనివర్సిటీ' హ్యూమనిటీస్‌లో 1969లో రవీంద్ర భారతి విశ్వవిద్యాలయం, 1980లో తమిళనాడు ఈయాల్ ఈశాయ్ మన్రమ్, 1982లో కాశీవిశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్లను బహుకరించాయి. 1969లో యానిమిల్ వెల్ఫేర్ బోర్డు ప్రాణమిత్ర అవార్డు, 1984లో అమెరికాకు చెందిన జంతుసంరక్షణ సంస్థ వారు 'మంకాల్' అవార్డుతో ఆమెను గౌరవించారు. బహుముఖ సేవామయిగా వెలుగొందిన రుక్మిణి 1986 ఫిబ్రవరి 24న క్యాన్సర్‌తో చివరి శ్వాస విడిచారు.

భారత మాజీ రాష్ట్రపతి ఆర్.వెంకట్రామన్ అన్నట్లు 'ప్రేమానురాగాలను పునాదిగా చేసుకుని సాంస్కృతిక సౌధాలను రూపొందించిన పరిపూర్ణ కళామయ జీవి రుక్మిణిదేవి అరండేల్.'

ఓటరు మహాశయా...

ఓ ఓటరు మహాశయా! ఓటు విలువ తెలుసుకోవయా!
ముందస్తు వచ్చిందయా! నిద్రమత్తు వదలవయా!
ఓటు, ఓటంటారు ఫోజులు పెడ్తారు
తియ్య, తియ్యగ కబుర్లు ఎన్నో చెప్తారు
వంక దండాలతో కొక్కేలు వేస్తారు
కులం, కులమంటూ బ్రేకులు వేస్తారు
॥ఓ ఓటరు॥

నోట్ల కట్టజూపి ఓట్లు కాజేస్తారు
బ్రాంది సీసాలు తెచ్చి జేబుల్లో కుక్కుతారు
సారా ప్యాకెట్లు తెచ్చి నోట్లోన బోస్తారు
మత్తులో ముంచేసి, చిత్తు జేసేస్తారు ॥ఓ ఓటరు॥
పగలే చుక్కలు మింటమొలిపిస్తనంటారు
ఆశల పల్లకీలో అమాంతం ఎక్కిస్తారు
కాకి లెక్కలతో డొక్కలు నింపేసి
నెత్తిన టోపీ బెట్టి గుంజీళ్ళు తీయిస్తారు
॥ఓ ఓటరు॥

కరువు కాటకాలలో కనబడలేదెవ్వరూ
పస్తులున్న నాడు పలకలేదెవ్వరూ
కూలినాలి లేక కూలిపోతూ వుంటే
కన్నెత్తి చూడని నేతలు వస్తారెందరో ॥ఓ ఓటరు॥
తాగునీరు లేక తల్లడిల్లి పోతుంటే
మింగమెతుకులేక మిత్తవెత్తుకపోతూంటే
రోగాలు నెప్పులతో బ్రతుకులీడుస్తుంటే
యూజర్ ఛార్జీలంటూ నడ్డివిరిచేశారు
॥ఓ ఓటరు॥

కరెంటు ఛార్జీలు పెంచి కాటేసిందెవ్వరో
బియ్యం రేట్లు పెంచి బోర్ల నెట్టిందెవ్వరో
ఆహార పథకాన్ని హారతిజేసిందెవ్వరో
ఆకలి చావులకు తలకొరివి బెట్టిందెవ్వరో
ఆత్మహత్యలన్నిటికి ఆద్యులైన వారెవ్వరో
॥ఓ ఓటరు॥

ఖాద్యతైలాలన్ని ఖబడ్దార్ అంటూంటె
పప్పు, బెల్లాలన్ని పళ్ళూడగొడ్తొంటే
పన్నులన్నీ పెంచి బతుకుబండలు చేసి
జీవితాలన్నీ జీవచ్ఛవంలా మార్చేసె
॥ఓ ఓటరు॥

పోరాటాల్లో ముందుండి నిలిచింది ఎవరయా
గంజి కేంద్రాలు బెట్టి గొంతు తడిపిందెవరయా
ఆపదల్లో ఆదుకున్న అరుణ బావుటా మీదయా
త్యాగాల తరువైన లౌకిక శక్తులన్ని మీవయా
వామపక్షాల గెలిపించి ఓటు విలువ నిలపండయా
ముందస్తు నేతలకు తథాస్తు పలకండయా
॥ఓ ఓటరు॥

- వడ్లమాను వెంకటేశ్వర్లు

ADVOCATE

న్యాయసలహాలు

గుండ్లపల్లి లక్ష్మీనరసింహారావు, హైకోర్టు న్యాయవాది

అప్పు ఎవరు తీర్చాలి?

మేము ముగ్గరన్నదమ్ములం, ఒక చెల్లి. చిన్నప్పటి నుంచి నేను, తమ్ముడు హాస్టల్‌లో ఉండి చదువుకొన్నాము. మా నాన్న ఎకరం పొలం 12,000 రూపాయలకు కొని రు.3000లు కట్టి చనిపోయాడు. అప్పుడు నా వయస్సు 16 సంవత్సరాలు. మరుసటి సంవత్సరం అన్నయ్యా, అమ్మా పొలం పండించి రు.4,000/- చెల్లించారు. తరువాత సంవత్సరం అన్నయ్య పెళ్ళికి 10 కుంటలు రు.2000కి కుదవ పెట్టారు. తమ్ముడు జీతం నుండి రు.2,000/- సంవత్సరంలో తీర్చాడు.

అన్నయ్య వేరుపడి 2 కుంటలు ఇంటి స్థలం, మోటర్ కొనుక్కున్నాడు. చెల్లిపెళ్ళి కుదిరింది. పెళ్ళికి రు.20,000 ఖర్చు అయింది. అన్నయ్య రు.4,000/- ఇచ్చాడు. మేము రు.16,000 వడ్డీకి తెచ్చి తీర్చాము. అప్పులు తీర్చిన మరుసటి సంవత్సరం పొలంలో బోర్ వేయించాము. తమ్ముడు పెళ్ళి కాలేదు. మేము వేరుపడలేదు. బోర్ వేయించేటప్పుడు రు.3,000లు అప్పు తెచ్చాము. మొత్తం రు.9,000లు అయ్యాయి. అన్నయ్యని రు.3,000లు కట్టు అంటే అప్పుడు నేను భూమిని నిలబెట్టినా ఇప్పుడు మీరు బోర్ వేయించారు అంటున్నాడు. రు.3,000లు ఎవరు కట్టాలి? ముగ్గురం కట్టాల మీరు చెప్పండి సార్..

– ఒక పాఠకుడు.

మీరు ఈ పాటికి వేరు పడలేదు కాబట్టి. అప్పులు, ఆదా, అందరికీ సమానంగానే వర్తిస్తాయి. ఆ అప్పును ఉమ్మడి కుటుంబ ఖర్చులుగానే పరిగణించాల్సి ఉంటుంది.

మావయ్య ఉద్యోగం నాకు వస్తుందా?

నా పేరు షేక్ ఖాసిం పీరా. నేను హిందు దూదేకుల కులమునకు చెందిన వాడను. నా చిన్నతనంలోనే (3 సంవత్సరాలు) నన్ను మా మావయ్యకు దత్తత ఇచ్చారు. మా నాన్న, మావయ్య సొంత బావమరుదులు. వాళ్ళు రాసుకున్న కాగితాలు పోయాయి. మావయ్య అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో నైట్‌వాచ్‌మెన్‌గా పని చేస్తూ రెండేళ్ళ క్రితం మరణించాడు. మా మావయ్యకు చనిపోకముందు మా అత్తయ్య చనిపోయింది. మా మావయ్య చనిపోకముందు (10-9-2001)న దత్తత రిజిస్ట్రేషన్ చేయించి కొడుకుగా ఎస్.ఆర్.లో రాయించారు. నాకు ఎమ్.ఆర్.ఓ. ఆఫీసులో లీగల్ హేర్ సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. నేను 4 నెలలుగా ఉద్యోగం కోసం తిరుగుతున్నాను. మా నాన్నగారికి (అంటే మావయ్య) రావలసిన గవర్నమెంట్ బెనిఫిట్స్ అన్నీ నాకు వచ్చాయి. నా సెవెన్త్ క్లాస్, మార్కుల లిస్టులో నా తండ్రిగా మావయ్య పేరు వుంది. ప్రస్తుతం నాకు గవర్నమెంట్ నుంచి పెన్షన్ కూడా వస్తోంది. 1994 జనాభా లిస్టులో ఎస్ఎస్ఐడి. నంబర్లలో తండ్రిగా మావయ్య, తల్లిగా అత్తయ్య కొడుకుగా నేను పేర్లు నమోదు అయ్యాయి. దానిపై ఎమ్.ఆర్.ఓ. సంతకం చేశారు. ప్రస్తుతం అది (నాఫైల్) కలెక్టర్ ఆఫీసులో వుంది. నా కన్న తల్లి నేను పుట్టిన వెంటనే చనిపోయిందట. వారికి ఇద్దరు మగ, ఇద్దరు ఆడపిల్లలు నేను చివరివాడిని. ఆడపిల్లలకు పెళ్ళిళ్ళయ్యాయి. నన్ను మామయ్యకు ఇచ్చిన తరువాత మా అన్నయ్య చనిపోయాడు. మా నాన్నగారు అసలు నన్ను పట్టించుకోవడం లేదు. నా రక్త సంబంధీకులు నన్ను ఎవరు దగ్గరికి తీసుకోవడం లేదు. ఇప్పుడు నేను ఒంటరిగా వుంటూ, ఫ్రెండ్స్ సలహాలు తీసుకుంటూ జీవితం గడుపుతున్నాను. నా పెన్షను 25 సంవత్సరాల వయస్సు వరకు నాకు వస్తుందట (తరువాత రాదు). ఎలాంటి జీవనాధారం లేదు. మా మామయ్య ఉద్యోగం నాకు వస్తుందా? రావాలంటే ఏం చేయాలి? మీ అమూల్యమైన సలహాకోసం ఎదురు చూస్తూ...

– ఖాసీం పీరా, నర్సరావుపేట, గుంటూరు జిల్లా.

ఖాసింగారు మీరు చెప్పిన వివరాల ప్రకారం మీరు మీ మామయ్యగారి కొడుకుగానే చలామణి కాగలుగుతున్నారు. ఈ విషయం మిమ్మల్ని ఎవరూ ప్రశ్నించడం లేదు. కావున దాని కోసం చింతించాల్సిన పనిఏం లేదు. కాకపోతే ప్రభుత్వ ఉద్యోగి సర్వీసులో ఉండి చనిపోతే "కాంపన్సేషన్ గ్రాండ్' కింద మీరు (వారసులు) నియమించబడాలి అంటే ఒక సంవత్సరంలోపే మీ అర్హత వివరాలతో మీరు అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది. మీరు ప్రస్తుతం మైనర్ కాబట్టి అలాంటి అవకాశం మీకు లేదు.

పుట్టింటికి వెళ్ళాలంటే భయం వేస్తోంది?

నేను 1996లో కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నాను. మేము దాదాపు 8 సంవత్సరాల నుండి ఆర్థిక ఇబ్బందులతో కాలం గడుపుతున్నాము. నాకు ఇద్దరు చెల్లెళ్ళు వున్నారు. వాళ్ళ పెళ్ళిళ్ళు కాలేదు. అమ్మ వాళ్ళు నుండి నాకు ఎలాంటి హెల్ప్ లేదు. నా పిల్లలు అమ్మమ్మ, తాతయ్య అని అంటున్నా, వెళ్ళాలంటే ధైర్యం చాలట్లేదు. నాకు ఒక్కపైసా ఆస్తి ఇవ్వలేదు. పైగా నేను చనిపోయానంటూ, వాళ్ళకే ముగ్గురికే ఇస్తాడంట. మా నాన్న నుండి ఆస్తి వచ్చే అవకాశాలున్నాయా, ఎలాగో తెలపగలరు.

– బి.హరీపా బేగం, బాసర, ఆదిలాబాద్ జిల్లా

ప్రేమ వివాహాలు చేసుకున్నప్పుడు మీరు మీ కాళ్ళమీద నిలబడేంత వరకు ఆగాల్సింది. ఇంకా మీ చెల్లెళ్ళకు కూడా పెళ్ళిళ్ళు కాలేదంటే బహుశా మీ నీడ పడుతుందేమోనని ఆ తండ్రి భయం కావచ్చు. దీంట్లో అతని తప్పు ఏం లేదు కదా. ఆస్థి విషయానికొస్తే అతని వ్యక్తిగత ఆస్థి అయితే మీరు ఏమీ ఆశించలేరు. తాతల నాటి ఆస్థి అయితే మీరు మీ చెల్లెలకు సమానంగా ఆస్థి పొందగలుగారు. మీరు ఆస్థి ప్రయత్నాలు చేయాలనుకుంటే మీ చెల్లెళ్ళకు పెళ్ళిల్లు అయ్యే వరకు ఆగితే మంచిది. మీ తండ్రిగారి మనసుని బట్టి అప్పటికీ ఇవ్వకపోతే కోర్టుకెళ్ళవచ్చు. చెల్లెళ్ళ పెళ్ళి అయ్యాక ఇద్దాంలే అని అనుకుంటున్నారేమో, మళ్ళీ మీ తండ్రిగారి మనసు ఏమిటో తెలియకుండా ఆయన హృదయాన్ని మరోసారి గాయపరచడం భావ్యం కాదేమో! ఓసారి ఆలోచించండి.

రుచి



సమోసాలు

కావలసిన వస్తువులు:

గోధుమపిండి: పావు కిలో
బంగాళాదుంపలు: పావుకిలో
ఉల్లిపాయలు: వంద గ్రాములు
బఠాణీ: 50 గ్రాములు
పచ్చిమిర్చి: 10
అల్లం, వెల్లుల్లి ముద్ద: ఒక స్పూను
ఉప్పు,పసుపు, కారం: తగినంత
నూనె: పావుకిలో

చేసే విధానం: ముందుగా బఠాణీలు నానబెట్టుకోవాలి. బంగాళాదుంపలు, బఠాణీలు ఉడకబెట్టాలి. ఉల్లిపాయలు, పచ్చిమిర్చి సన్నగా తరగాలి. బంగాళాదుంపలు తొక్క తీసి ముక్కలుకోసి పెట్టుకోవాలి. పొయ్యి మీద గిన్నె పెట్టి తాలింపు వేసి ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిరపకాయముక్కలు, బఠాణీ, బంగాళాదుంప ముక్కలు వేసి వేగనివ్వాలి. అల్లం, వెల్లుల్లి ముద్ద వేయాలి. కారం, ఉప్పు, పసుపు వేసి ఉడక నివ్వాలి. ఇవి ఉడికిన తరువాత పక్కకు పెట్టుకోవాలి. గోధుమ పిండి జల్లించి ఉప్పువేసి పూరీ పిండిలాగా కలుపుకోవాలి. దీనిని నిమ్మకాయంత ఉండలు చేసుకొని పూరీలు చేయాలి. వీటి మధ్యలో కూరపెట్టి సమోసాలు చేసి నూనెలో వేయించుకోవాలి.

గమనిక

ఆదివారం అనుబంధంలో రుచి శీర్షిక మీరు చూసే ఉంటారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు వివిధ వంటకాలకు ప్రసిద్ధి. ఆసక్తి గల వారు ఆయా జిల్లాల్లో ప్రసిద్ధమైన వంటకం గురించి, దాని తయారీ విధానం గురించి రాసి పంపితే ప్రజాశక్తిలో ప్రచురిస్తాము. వంటకం ఫొటోతో పాటు రాసిన వారి ఫొటో కూడా పంపవలెను.

వంటలు పంపవలసిన చిరునామా:

రుచి, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, అశోక్‌నగర్, హైదరాబాద్ 20

జాంగ్రీలు

తయారుచేయు విధానం:

ముందుగా బియ్యం, మినపప్పును కలిపి నానబెట్టాలి. బాగా నానిన తరువాత నీటిని వడకట్టాలి. వడ బుట్టలో వేస్తే మరీ మంచిది. పిండిని మెత్తగా రుబ్బాలి. పిండి పలచబడకుండా గట్టిగా ఉండేలా జాగ్రత్త పడాలి. తరువాత ఒక గిన్నెలో పంచదారను, పాలను పోసి స్టౌమీదపెట్టి తీగపాకం పట్టుకోవాలి. పాకం తయారయ్యేటప్పుడు ఎరుపు రంగును వేసుకోవడం మరవ కూడదు. పాకం తయారవగానే కిందకు దింపి బాండీని స్టౌమీద పెట్టి నెయ్యి పోయాలి. నెయ్యి కరిగాక రడీగా ఉంచుకున్న మందపాటి గుడ్డలో మినపపిండిని చిన్న ముద్దగా వేసి, గుడ్డను మూటలాగా చేర్చి టీ గుడ్డను పిండినట్లు కాగుతున్న నూనెలో చక్రాల్లాగా పిండాలి. అవి ఎర్రగా కాలిన తరువాత తీసి పంచదార పాకంలో వేసుకుంటే జాంగ్రీ తయారైనట్లే. ఇవి పాకంలో కనీసం 4 గంటలయినా ఉంచాలి. అలా ఉంచితే పాకాన్ని పీల్చుకొని ఎంతో రుచిగా ఉంటాయి.

కావలసిన వస్తువులు:

మినపప్పు: అరకిలో
నెయ్యి లేక నూనె: అరకిలో
పంచదార: ఒక కిలో
బియ్యం: రెండు టేబుల్ స్పూన్లు
పాలు: ఒక కప్పు
ఎరుపు రంగు: అర చెంచా

విద్యార్థి, ఉద్యోగార్థుల సమాచార మార్గదర్శి

- పాఠశాల విద్యార్థులకు 'ప్రిపరేషన్' పాఠాలు
- విద్యార్థులకు కొత్త కోర్సుల అడ్మిషన్‌లు
- ఉద్యోగార్థులకు 'ఎంప్లాయ్‌మెంట్ ఆపార్చునిటీస్'
- 'కంప్యూటర్ ఛానెల్'లో ఐ.టి. న్యూస్
- విద్యావేత్త ఐఐటి రామయ్యగారి 'కౌన్సిలింగ్'
- 'వ్యక్తిత్వవికాసం'/మ్యాథ్స్ స్కిల్స్...... ఇలా అందరికీ అవసరమైన సమాచారమందించే ఏకైక విద్యా ఉద్యోగ వారపత్రిక
- అమూల్యమైన ఈసమాచారం అతి స్వల్పధరకే

దీపిక చందా వివరాలు :

సంవత్సర చందా: ఏజెంటు ద్వారా రూ. 150లు, పోస్టుద్వారా రూ. 160 లు
అర్థసంవత్సర చందా: ఏజెంటు ద్వారా రూ. 80లు, పోస్టుద్వారా రూ. 85 లు

మీ అడ్రసు తెలుపుతూ చందాలను ఎం.ఓ/డి.డి. రూపంలో పంపించగలరు.

మా అడ్రసు : 1-1-298/4, స్ట్రీట్‌నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్-20, ఫోన్ : 7665420, 7663761, మేనేజర్ : 7673787, ఫ్యాక్స్ : 763921, **website : www.prajasakti.com, e-mail : prajasakti@hotmail.com**

చందాదారులుగా చేరండి సమాచారం మీముంగిట నిలుస్తుంది